ఆదివారం

ప్రజాశక్తి

జూన్ 6, 2004

అసహజ సమాజం... అమెరికా

ఇద్దరు యువకుల 'పరిణయం'

హ్యాపీ బర్త్‌డే

(6-6-2004 నుండి 12-6-2004 వరకు)

ఎం.టి.కె.దీప్తి(పింకి)
జూన్-6
శశిప్రియ-లక్ష్మణ్‌భట్టర్
ఇల్లందు-ఖమ్మం

రామ్‌లోకేష్
6 సం॥. 6-6-1998
వాణి-రవి
కానూరు-విజయవాడ

ఆర్.టాన్సీ
జూన్-7
లక్ష్మీప్రసన్నరాణి-శోభన్‌బాబు
సంతనూతలపాడు-ప్రకాశం

ఎన్.మానవి
1 సం॥. 7-6-2003
శ్రీలత-మధు
బాలాజీనగర్-విజయనగరం

పి. యశ్వంత్
7సం॥. 8-6-1997
కవిత-విష్ణువర్ధన్‌రెడ్డి
సంతోష్‌నగర్-హైదరాబాద్

వేణు
4సం॥. 8-6-2000
భాగ్యలక్ష్మి-ప్రభాకర్
బెల్లంపల్లి-ఆదిలాబాద్

చిన్నారి
2 సం॥.9-6-2002
సునీత-గంగయ్య
నిర్మల్-ఆదిలాబాద్

ఎన్.అనూరాధ
2 సం॥. 10-6-2002
మల్లేశ్వరి-నారాయణ
పామూరు-ప్రకాశం

లక్ష్మీకావ్యశ్రీ
6 సం॥.10-6-1998
జ్యోతి-రవీంద్రనాథ్
నార్నెపాడు-గుంటూరు

జగదీష్‌బాబు
2 సం॥. 12-6-2002
విజయలక్ష్మి-శ్రీను
మచిలీపట్నం-కృష్ణా

శ్రీరాం
3సం॥. జూన్-2001
శివసామ్రాజ్యం-కోటేశ్వరరావు
విజయవాడ-కృష్ణా

బి.మౌనిక
నాగరత్న-నాగరాజు
హిందూపురం-అనంతపురం

సంజయ్‌రాజ్(బన్ని)
3సం॥. జూన్- 2001
మమత-మల్లేష్
అడ్డగుట్ట-సికింద్రాబాద్

ఆశాపర్వీన్
అల్మాస్-మునీర్
ఆకివీడు-ప॥గో॥

ఎ.శ్రీకాంత్
సౌందర్య-సాంబయ్య
హన్మకొండ-వరంగల్

కోటేశ్వర కిషోర్
కృష్ణకుమారి-రామకృష్ణారావు
సారథినగర్-ఖమ్మం

ఎం.సోని
లక్ష్మీబాయి-శ్యామ్‌లాల్
బోరబండ-హైదరాబాద్

ముఖేష్
లక్ష్మీబాయి-శ్యామ్‌లాల్
బోరబండ-హైదరాబాద్

ఎం.శ్రీలక్ష్మి
5సం॥. జూన్-1999
లతాబాయి-జగదీష్
బోరబండ-హైదరాబాద్

లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం

హ్యాట్సాఫ్ టు సోనియా

మే 23 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన కవర్ స్టోరీ చాలా విపులంగా ఉంది. భారతదేశంలోని అత్యున్నత పదవిని త్యాగం చేసిన సోనియా గాంధీకి హాట్సాఫ్. కాంగ్రెస్ పార్టీలోని వారందరూ ఏకతాటిపై నిలిచి ప్రధాని పదవిని స్వీకరించవలసిందిగా కోరినప్పటికీ పదవిని తిరస్కరించడం ముదావహం. ఎన్డీయేతర పక్షాలు అన్నీ కలిసికట్టుగా వుండి సోనియాకే మద్దతు ఇవ్వడం దేశ చరిత్రలో మొట్టమొదటిసారి కావచ్చు. ఈ సందర్భంగా సుష్మా స్వరాజ్ ప్రకటనలు అత్యంత హేయమైనవిగా వున్నాయి. ప్రజలు సోనియాను అంగీకరించి ఓటు వేసినప్పటికీ పదవిని త్యాగం చేయడం కాంగ్రెస్ పార్టీలో సోనియాకే చెల్లింది. కళాసాహితి శీర్షికలో ప్రచురించిన నాటకోత్సవాలపై సమీక్ష బాగుంది. కాకపోతే ఫొటోలమీద వున్న రైటప్‌కు, ఫోటోలకు సంబంధం వున్నట్లు అనిపించడం లేదు. అలాగే రుచి పేజీ చూస్తుంటేనే నోరూరుతోంది. అందులో ప్రచురించిన దొండకాయ నిల్వ చట్నీ చేసుకున్నాం. వారెవ్వా! అద్భుతం! అమోఘం! అనిపించింది.

- ఎలగందుల గణేష్, ఆత్మకూర్, నల్గొండ.

- హరి మోహన్, కృష్ణలంక, విజయవాడ.

బంధాలన్నీ ఆస్తి సంబంధాలే

మానవ సంబంధాలన్నీ ఆస్తి సంబంధాలేనని నిరూపిస్తూ డాక్టర్ మానేపల్లి గారు రాసిన సమస్య కథ చాలా బాగుంది. అన్నదమ్ముల ప్రేమ అయినా, భార్యా భర్తల ప్రేమ అయినా అన్నీ ఆస్తి సంబంధాలతో ముడిపడి ఉంటాయని మన చుట్టూ సమాజంలో అనేక సంఘటనలు రుజువు చేస్తున్నాయి. అటువంటి సమస్యను తీసుకుని కథ రాసిన విధానం బాగుంది. చరిత్ర సృష్టించిన సోనియా పేరుతో రాసిన కవర్‌స్టోరీ కూడా ఆసక్తికరంగా సాగింది. సోనియా జీవితచరిత్ర మొత్తం ఈ సందర్భంగా పాఠకులకు తెలియచేయడం అభినందించదగ్గ విషయం. కవర్‌స్టోరీలు టైమ్‌లీగా వస్తున్నాయి. కార్టూన్స్, రుచి, హ్యాపీ బర్త్‌డే శీర్షికలు చాలా బాగుంటున్నాయి. మనలోమాట శీర్షిక ఆలోచింపచేస్తోంది, ఒక్కోసారి సరదాగా ఉంటోంది. ఎన్‌డిఏ కూటమిపై రాసిన 'విలన్ మట్టికరిచాడు' చాలా బాగుంది.



- కె వి ఎస్ రెడ్డి, నంద్యాల, కర్నూల్ జిల్లా

- గాదె చిన వెంకటప్పయ్య, అద్దంకి

- కె. మల్లేష్, షాద్ నగర్, మహబూబ్‌నగర్ జిల్లా

- ఆకురాతి ఆనందరావు,
వనస్థలిపురం, హైదరాబాద్.

కళాసాహితి బాగుంది

23 మే 2004 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో రియల్ స్టోరీ శీర్షికన ప్రచురించిన పద్రప్రదర్శకురాలు అంగవైకల్యాన్ని అధిగమించి తనకు చేతులు లేకపోయినా పాదాలనే చేతులుగా మలచుకొని చిత్రమైన వర్ణచిత్రాలను అద్భుతమైన రీతిలో తీర్చిదిద్దడం సంతోషదాయకం. నిజంగా నాగమణి లాంటి చిత్రకారిణులను అభినందించకుండా ఉండలేము.

- మేదూరి సత్యనారాయణ,
తిరువూరు, కృష్ణాజిల్లా

మనలో మాట

నకిలీలు....

నకిలీలు రకరకాలు...

అనేకసార్లు ఈ నకిలీలతో మనం చాలా నష్టపోతుంటాం...

నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులతో రైతులు నానా పాట్లు పడుతున్నారు....

నకిలీ సామాన్లతో వినియోగదారులు నష్టపోతున్నారు....

నకిలీ సిడిలు, క్యాసెట్లతో సినిమా వాళ్ళు నష్టపోతున్నామంటున్నారు....

నకిలీ కరెన్సీతో ఆర్థిక వ్యవస్థలే అతలాకుతలమవుతున్నాయి.....

నకిలీ చదువులతో సమాజమే నష్టపోతోంది....

నకిలీ నక్సలైట్లు, నకిలీ పోలీసులు, నకిలీ దొంగలు, నకిలీ చదువులు, నకిలీ బడులు, నకిలీ స్వామీజీలు, నకిలీ నాయకులు ఇలా సమాజం నిండా నకిలీలే.... అసలీ సమాజమే నకిలీగా మారిపోతోంది.....

ఈ నకిలీలతోనే ప్రజలు సహజీవనం చేస్తున్నారు.... ఆ నకిలీలను భరిస్తున్నారు... వారు పెట్టే బాధలను సహిస్తున్నారు.....

పెద్ద పెద్ద రచయితల పుస్తకాలను అక్రమంగా ముద్రించి అమ్ముకున్న పెద్ద మనుషులను కూడా చూశాము...

ఇది స్కూళ్ళు తెరిచే సీజన్.....

పిల్లలకు బండెడు పుస్తకాలు కావాలి...పుస్తకాల సంచీని వీపులమీద పెట్టి వారితో బరువులు మోయించడం ప్రాక్టీస్ చేయిస్తున్నారు....

పాపం ఆ పుస్తకాలెక్కడ దొరుకుతాయి.... సీజన్‌లో అసలు దొరకవు....

కానీ...

అసలు పుస్తకాలు బ్లాక్‌మార్కెట్‌లో దొరుకుతాయి.... లేకపోతే బహిరంగంగా నకిలీవి దొరుకుతాయి....ప్రతి ఏటా జరిగే తంతే ఇది....

చెప్పొచ్చేదేమంటే.....సమాజం నకిలీల మయం... చివరకు పిల్లలు చదువుకునే పుస్తకాలు కూడా నకిలీ కాకుండా కాపాడలేకపోతున్నాము...

నకిలీ వ్యాపారులు నకిలీ పుస్తకాలు ముద్రించి పిల్లలతో కొనిపిస్తున్నారు.....

ప్రస్తుతం ఈ నకిలీలదే రాజ్యం...

నకిలీ చదువుల కాలంలో అమాయక పసివాళ్ల పుస్తకాలను కూడా నకిలీ మయం చేస్తున్నారు....

తల్లి దండ్రులూ

తస్మాత్ జాగ్రత్త....!

ఈ సంచికలో . . .

ఓరా!	. . . 3
కార్టూన్ కదంబం...	. . . 4
కవర్ స్టోరీ	. . . 6
కథ	. . . 9
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
రియల్‌స్టోరీ	. . . 14
ఇంతిసంగతులు	. . . 16
కచేరి	. . . 17
పుస్తక పరిచయం	. . . 20
న్యాయసలహాలు	. . . 24

ఇంకా...

ప్రమాదాలతో దుర్మరణాల జోరు

జీవన శైలి ... 10

ముక్కుకు సంబంధించిన వ్యాధులు

ఆరోగ్యం ...18, 19



400 ఏళ్ళ నాటి నగరం

టూరిస్ట్‌గైడ్...21

ఆరోగ్యకర సాహిత్యం అందించే ఆరోగ్యం

కళాసాహితి . . . 22, 23

ఔరా!

వృద్ధ విద్యార్థి

రికార్డులు బద్దలు కొట్టడానికి, గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ఎక్కడానికి చాలామంది తంటాలు పడుతుంటారు. కెన్యాలోని 84 ఏళ్ల ఒక ముత్తాత ప్రాథమిక పాఠశాలలో చేరి ఎబిసిడిలు నేర్చుకుంటూ గిన్నిస్‌బుక్‌లో ఎక్కేశాడు. కిమానీ అనే 30 మంది మనవలు గల ఈ వ్యక్తి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడినందుకు గాను ప్రభుత్వం తనకు ఇచ్చే పెన్షన్ డబ్బు లెక్కబెట్టుకోవడానికి స్కూల్‌లో చేరానని అంటాడు. అంతేగాకుండా బైబిల్ చదవాలన్న తన కోరిక కూడా ఇలా తీర్చుకుంటున్నానని చెప్పాడు. గత ఏడాది కెన్యా ప్రభుత్వం దేశమంతటా ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టింది. ఈ వధకాన్ని ఉపయోగించుకుని కిమానీ ఒక పాఠశాలలో చేరాడు. అందులోనే అతని మనవలు అందరూ తనకంటే ఎక్కువ తరగతులు చదువుతున్నా ఆయన మాత్రం చక్కగా ఎబిసిడిలు నేర్చుకుంటున్నాడు.



చిలకల స్మగ్లింగ్

దొంగ వ్యాపారాలు చేసేవారికి ఏదీ అడ్డురాదు. డబ్బు వస్తుందంటే ఎంతటి దారుణాలకైనా తెగిస్తారు. ఆఫ్రికా అడవుల్లో దొరికే అరుదైన బూడిద వర్ణపు చిలకలు పదింటిని అక్కడి నుండి స్మగ్లింగ్ చేసి ముంబయి తేగా వాటిలో ఎనిమిది బ్యాగ్‌లో ఊపిరాడక చనిపోయాయి. ఇథియోపియాలోని అడ్డిస్ అబాబా నుండి స్మగ్లింగ్ చేసిన ఈ చిలుకలను ముంబయిలోని సహార విమానాశ్రయంలో పట్టుకున్నారు. పాపం ట్రావెల్ బ్యాగ్‌లో ఉన్న ఎనిమిది చిలుకలు అప్పటికే చచ్చిపడున్నాయి. బ్రతికున్న రెండింటిని రక్షించి స్మగ్లర్లను కటకటాల్లోకి పంపించారు. ఆఫ్రికాలో మాత్రమే అరుదుగా కనిపించే ఈ బూడిద రంగు చిలకను దొంగ వ్యాపారులు ఒక్కోదాన్ని 40 వేల రూపాయలకు విక్రయిస్తారట!

ఎవరి పిచ్చి వారికానందం

విమానంలో ఎగురుతూ పెళ్లి చేసుకున్నవారిని, నీటి అడుగున పెళ్లి చేసుకున్నవారిని చూశాం. పెళ్ళిళ్ళు వారి వారి అభిమతాలకు అనుగుణంగా జరుగుతాయి. మధ్యప్రదేశ్‌లోని ఒక పర్వతారోహక జంట భూమికి 100 అడుగుల ఎత్తున తాళ్ళు ఆధారంగా కొండపై నుండి వేలాడుతూ పెళ్ళి చేసుకున్నారట! జయంత్ భాటియా, పాయల్ మాలవియ ఇద్దరూ పర్వతారోహకులే. ఎంచక్కా వెరైటీగా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. వీరి పెళ్ళి వారి బంధుమిత్రులు, పురోహితుడి ప్రాణం మీదికి వచ్చిందనుకున్నారు. అయినా సరే పట్టువదల్లేదు. కేర్వా రిజర్వాయర్ వద్ద కొండ ఎక్కి తాళ్ళ సాయంతో కిందికి దిగుతూ భూమికి 100 అడుగుల ఎత్తున ఆగి గాలిలో వేలాడుతూ వివాహం చేసుకున్నారు. వారితో పాటు పురోహితుడు, మరో 12 మంది బంధు, మిత్రులు కూడా తాళ్ళపై వేలాడుతూ, పెళ్ళి జరిపించి అక్షింతలు వేసి ఊపిరి పీల్చుకున్నారట!?



అధికారాన్ని వికేంద్రీకరిస్తానంటే నా పదవి నీకిస్తానని కాదయ్యా బాబూ...
పార్టీ అధ్యక్ష పదవి

కార్టూన్ కదంబం



పొత్తు
బీజేపీ
ఎఐఎడిఎంకె
జయతో ముగిసిన అనుబంధం: వెంకయ్య



2002 ఎన్నికల తర్వాత:
2004 ఎన్నికల తర్వాత:
అసమ్మతి
మోడి

కావలెను...

సరళంగా ఇంగ్లీషు మాట్లాడటం తెలుసా మీకు?

ఉద్యోగ ప్రకటనలలోను, ఇంటర్వ్యూలలోను ఇలాంటి ప్రశ్న ఉండటం మీరు గమనించే ఉంటారు.

'Yes' అంటే ఆ ఉద్యోగం మీకే !

కావలసిన విద్యార్హతలు, అనుభవం ఉన్నప్పటికీ ఇంగ్లీషు మాట్లాడలేని ఒకే కారణంవల్ల మీకు వచ్చిన అవకాశాలు జారవిడవకండి.

మీ తీరిక వేళలో ప్రతిరోజు అరగంట సమయం కేటాయించి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ అందించే సులభమైన శిక్షణ ద్వారా సరళంగా ఇంగ్లీషులో మాట్లాడటం నేర్చుకోండి.

ఇప్పటికి 16 లక్షలకు పైబడినవారు ఈ శిక్షణ మూలంగా ప్రయోజనం పొందారు.

మీరు కూడా ఈ ప్రయోజనం పొందటానికి క్రింద ఉన్న కూపన్ పూర్తిచేసి ఈ రోజే పంపించండి. శిక్షణకు కావలిసిన పాఠాలు **V.P.P.** ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వస్తాయి. పోస్ట్‌మేన్‌వద్ద **రూ. 575/-** చెల్లించి తీసుకోండి.

రోజూ అరగంట ప్రాక్టీసు చేయండి. తడబడకుండా ఇంగ్లీషులో మాట్లాడండి.

(044) 24347034

నెంబరుకు ఫోన్ చేస్తే చాలు శిక్షణ పాఠాలు V.P.P. ద్వారా ఇంటిని వెతుక్కుంటూ వస్తాయి.

—ఇదిగో కూపన్—

నేను ఇంగ్లీషులో సరళంగా మాట్లాడాలనుకుంటున్నాను. నాకు కోర్సు పాఠాలను **V.P.P.** ద్వారా పంపండి. పోస్టుమేన్‌కి **రూ. 575/-** చెల్లించి పాఠాలను తీసుకుంటాను.

KPS

పేరు: ....

వయసు: .... ఆడ ☐ మగ ☐

చిరునామా: ....

....

.... పిన్‌కోడ్......

VIVEKANANDA INSTITUTE

9 (T), Madley Road, T. Nagar, Chennai-600017.

వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌యొక్క ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: HYDERABAD: (S.R.NAGAR ☎ 23714330. DILSUKHNAGAR ☎ 24044352. VANASTHALIPURAM ☎ 24122464. MEHDIPATNAM ☎ 55755888. A.S.RAO NAGAR ☎ 55497992. NARAYANAGUDA ☎ 55155441). RAJAMUNDRY ☎ 2422003. KAKINADA ☎ 2386638. VISAKHAPATNAM ☎ 2738892. VIJAYAWADA ☎ 5530053. GUNTUR ☎ 2238541. NELLORE ☎ 2327702. THIRUPATI ☎ 2252878. CUDDAPAH ☎ 224445. KARIMNAGAR ☎ 2234883. WARANGAL ☎ 2578946. MIRYALGUDA ☎ 230130. ANANTAPUR ☎ 241029. KURNOOL ☎ 248099. NIZAMABAD ☎ 235767. PRODDATUR ☎ 250550.

పరిణామక్రమంలో జీవి పుట్టుక నుంచి మనిషిగా రూపాంతరం చెందటం... ఆ మనిషి జంతువుల్లో జంతువులా గుంపుల్లో గుంపుగా... మందలు మందలుగా పది వేలాది సంవత్సరాలు బతికేశాడు... నిప్పు కనుక్కోవటంతో మొదలై.. ఆ గుంపు జీవితాల్లో నుండి... ఒక స్త్రీ ఒక పురుషుడు అనే వివాహ చట్రంలో ఇమడటం మానవజాతి చరిత్రలో ఒక మైలురాయి. మానవ సమాజంలో ఇదొక మూలమలుపు. నేటి నాగరిక సమాజావిర్భావానికి దారితీసిన కీలక పరిణామం....

అమెరికా అంటే ఒక రంగుల స్వప్నం.

ఆసియా వాసులకు అమెరికా చదువు, ఉద్యోగం అంటే ప్రతిష్ట, జీవితకాల వాంఛ.

అమెరికా అంటే అభివృద్ధి చెందిన దేశం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచానికి మార్గదర్శి, అదో మినీ ప్రపంచం.

ఇతర గ్రహాలకు వెళ్ళాలన్నా, కొత్త మారణాయుధాలు, ఆవిష్కరణలు చేయాలన్నా, ఇష్టం లేని దేశాలపై దురాక్రమణకు దిగాలన్నా అమెరికానే చేయగలదు.. ఇది నాణానికి ఒకవైపు దృశ్యమే...

రెండో వైపు పరికిస్తే.....

నేటి అమెరికా అంటే అరాచకం...విచ్చలవిడితనం...జుగుప్స కలిగించే సమాజం...

ఒక స్త్రీ ఒక పురుషుడు జీవితాంతం కలిసి బ్రతకడం వారికి తెలియదు..

ఎందరో భార్యలు.. ఎందరో భర్తలు... పిల్లలకు ఎందరు తల్లిదండ్రులో....

స్త్రీ పురుషులు కలిసి జీవిస్తేనే సమాజం పురోగమిస్తుంది, మనుగడ కొనసాగుతుంది... ఇది ప్రకృతి సహజం..

అదే ఇద్దరు పురుషులు లేదా ఇద్దరు స్త్రీలు కలిసి జీవిస్తే అది ప్రకృతి విరుద్ధమవుతుంది....

అందుకే నేటి అమెరికా ప్రకృతి విరుద్ధ దేశంగా మారుతోంది....

అసహజ సమాజం... అమెరికా

శంకర్

ఇది పెళ్ళిళ్ళ సీజన్... ఎక్కడ చూసినా విపరీతంగా పెళ్ళిళ్ళు జరుగుతున్నాయి.. భారతీయ సమాజంలోని కుటుంబ వ్యవస్థలో వివాహం అత్యంత ప్రాధాన్యత గల అంశం.. మనకు తెలిసినంతవరకు ఇక్కడ ఒక పురుషుడు, ఒక స్త్రీ వివాహం చేసుకుంటే జీవితాంతం కలిసి జీవిస్తారు. అరుదుగా దీన్ని ఉల్లంఘిస్తున్న సంఘటనలు కూడా జరుగుతున్నా అవి లెక్కలోకి రావు.. భారత్‌లో స్త్రీ గాని పురుషుడు గాని జీవితంలో ఒకసారే వివాహం చేసుకుంటారని, ఒక్కరితోనే జీవితం గడుపుతారని అమెరికన్‌కు చెబితే అతను ఆశ్చర్యపోతాడు... భారతదేశం చాలా వెనుకబడి ఉంది అనుకుంటాడు....అది అక్కడి పరిస్థితి...అమెరికాలో జరుగుతున్న సంఘటనలు, చట్టాలు, ఆందోళనలు మన కంటితో పరిశీలిస్తే అక్కడి వైవాహిక వ్యవస్థ ఒక చిక్కుముడిగా కనిపిస్తుంది. వివాహం అనేది రూపొందబోయే కుటుంబ చట్రాన్ని, ఆ కుటుంబాలతో కూడి ఉండే సమాజ విధానాన్ని, వ్యవస్థను నిర్ణయిస్తుంది కాబట్టి ఈ రోజున ఒక 'పెళ్ళిని' విమర్శించినా ఒక 'వివాహాన్ని' సూచించినా సనాతన వాదుల్నుండి... ఫెమినిస్టుల దాకా అందరిచేతిలో విమర్శనాస్త్రాలు సిద్ధంగా ఉంటాయి. ప్రకృతి సహజమైన, మానవీయమైన, ప్రజాస్వామికమైన మనుషుల బంధాలుండే కుటుంబాన్ని, ఆ కుటుంబాలతో కూడిన వ్యవస్థను కోరే సహజమైన కంటిచూపుతో.... నేటి అమెరికా వివాహవ్యవస్థను పరికిస్తే...

తనకు ఇష్టం లేని, తనకు లొంగని దేశాలపై అమెరికా చేసే యుద్ధాలకూ, దురాక్రమణలకు ఎంత భయపడాలో... ఆ అమెరికా వివాహ వ్యవస్థ - దాని ధోరణులకూ అంత భయపడాల్సి వస్తోంది. ఎందుకంటే అది పెట్టుబడితో పాటు సంస్కృతినీ ఎగుమతి చేస్తుంది. తన మార్కెట్టునే ఆయా దేశాలపై రుద్దినట్లు జీవనశైలినీ రుద్దుతుంది. యుద్ధాలతో దేశాల్ని ఆక్రమించినట్లే సాంస్కృతిక దురాక్రమణ కూడా చేస్తుంది. అమెరికాలోని ప్రతి ధోరణినీ ఫ్యాషన్‌గా అనుకరించే వాళ్ళున్నారు. అందుకనే ఆయా సమాజాలు భయపడుతున్నాయి. ఇరాక్‌లో కిరాయి సైన్యం అబుగ్రాయిబ్ జైలులో మగ్గిపోతున్న ఇరాకీ ఖైదీల బట్టలూడదీసి వారి నగ్నదేహాలతో ఆడుకున్న అమెరికా పైశాచిక యుద్ధోన్మాదానందంపై ప్రపంచం ఖాండ్రించి ఉమ్మేస్తోంది. ఆ ఉమ్మే తుడుచుకోలేక ఛస్తున్న జార్జి బుష్ తమ వివాహ వ్యవస్థ మీద కూడా అలాంటి స్థితే వస్తుందేమోనని భయపడ్డాడో... లేక ఫ్యూడల్ ఆచారాల 'చర్చి' ఒత్తిడికి నలుగుతున్నాడో గానీ ఒక నిషేధాన్ని విధించే ప్రతిపాదనలు ప్రకటించాల్సి వచ్చింది. ఒక స్త్రీ ఒక పురుషుడు కలిసి ఉండే వివాహ వ్యవస్థను పరిరక్షించేందుకు స్వలింగ వివాహాల (Same sex

Marraige) పై నిషేధం విధించాలన్నాడు. ఆ ప్రతిపాదన మాకొక లెక్కా అన్నట్లు మే 17న మాస్సాచుసెట్స్‌లో మర్సియా హేమ్స్, సుసాన్ షెపార్ట్ అనే ఇద్దారాడవాళ్ళు లెస్బియన్ పార్టనర్స్‌గా మొట్టమొదటి స్వలింగ వివాహాన్ని చట్టబద్ధంగా చేసుకున్నారు. రాబర్ట్ కాంప్టన్, డేవిడ్ విల్సన్ అనే ఇద్దరు మగాళ్ళు హోమోసెక్సువల్ పార్టనర్స్‌గా అనుమతి పొందారు. వారి వివాహాన్ని చూచే స్వలింగ వివాహ అభిమానులతో బోస్టన్ వీధులు నిండిపోయాయి. మరికొన్ని వందల జంటలు ఈ వివాహం కోసం ఎదురు చూస్తున్నాయి. మస్సాచుసెట్స్ హైకోర్ట్ ఈ స్వలింగ వివాహాలు చట్టబద్ధమే అని తీర్పునిచ్చింది. అయితే దీన్ని వ్యతిరేకించే కన్సర్వేటివ్ యాక్టివిస్టులు "వివాహ వ్యవస్థకు ఇది డెత్ సర్టిఫికెట్" అని అంటున్నారు. ఆందోళనల అనంతరం తాను అనుమతించిన గే వివాహంపై అదే హైకోర్టు పది రోజుల తర్వాత మే 27వ తేదీన స్టే ఇచ్చింది. (స్వలింగ వివాహాలను 'గే' మ్యారేజెస్‌గా పిలుస్తున్నారు) ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇటువంటి వివాహాలు సహజ విరుద్ధమైనవిగా ప్రకటించి నిషేధించింది.

ఇప్పటిదాకా మనకు కనబడిన, కనబడుతున్న దాని ప్రకారం అమెరికా సమాజం దంపతీ వివాహం, పురుషాధిపత్య ఫలితాలు, స్త్రీ, పురుషులిద్దరిపై సంస్కృతీ ప్రభావాలు, విడిపోవటాలు, పునర్వివాహాలు, టైమ్‌బౌండ్ వివాహాలు, కాంట్రాక్ట్ మ్యారేజ్‌లు తదితర మార్పులకు లోనై అక్కడి పెళ్ళి మూణ్ణాళ్ళ ముచ్చట, మూణ్ణెల్ల ముచ్చటయిపోయింది. స్త్రీ, పురుష సంబంధాల్లో వివాహానంతర సంబంధాలు సమాజ ఆమోదితంగానూ, వివాహేతర సంబంధాలుగా డేటింగ్ పేరిట పెళ్ళికి ముందే శారీరక సంబంధాలు, స్వేచ్ఛా ప్రణయ సంబంధాలు, ఈ మార్గంలోని విపరీత ధోరణుల కెళ్ళారు. పురుషులూ పురుషుల మధ్య, స్త్రీలకు స్త్రీలకు మధ్య స్వలింగ శారీరక సంబంధాలకూ, స్వలింగ సంబంధాలుంచుకుంటూనే వ్యతిరేక లింగ సంబంధాలు కలిగుండే హెటెరో సెక్సువల్ సంబంధాలు... ఇంకా పరిశోధించి, శోధించి కనుక్కుంటే ఇంకోరకపు సంబంధాలు ఇలా ఎన్నో రకాలొచ్చాయి. అంతటితో ఆగలేదు. ఈ ధోరణులన్నింటికీ సైద్ధాంతిక గాంభీర్యాలు కూడా జోడవుతున్నాయి. ప్రస్తుత చర్చనీయాంశమైన "గే మ్యారేజెస్" సమస్య పౌరహక్కులకు చెందిన ఒక ప్రధానాంశంగా చెబుతున్నారు. ఆధునిక సౌకర్యాలు, వృత్తిపరమైన ఒత్తిళ్ళు, విపరీతమైన డబ్బు, విచ్చలవిడితనం, స్వేచ్ఛా ప్రియత్వం తదితర కారణాలతో అమెరికా సమాజం అతలాకుతలం అవుతోంది. చట్టబద్ధంగా వివాహం చేసుకున్న మహిళలు ఆరోగ్యం, ఇతరత్రా కారణాలతో అబార్షన్లు చేయించుకోవడాన్ని ఎవరూ తప్పుపట్టరు. వివాహం కాకుండానే 'డేటింగ్' పేరుతో విచ్చలవిడి శృంగారాన్ని, గర్భం ధరించడాన్ని అనుమతిస్తున్న అమెరికా సమాజం కుటుంబ పరువూ, ప్రతిష్ట పేరుతో అబార్షన్లు నిషేధించింది. స్వేచ్ఛ పేరిట టీనేజ్ పిల్లలను చెడగొట్టే సమాజం తదనంతర పరిణామాలతో వారి స్వేచ్ఛను

ఇద్దరు యువతులకు పెళ్ళి చేస్తున్న చర్చి ఫాదర్

హరిస్తోంది. ఈ విషయంలో అక్కడి ప్రధాన పార్టీలు రెండూ ఒకేలా వ్యవహరిస్తున్నాయి. అబార్షన్ల నిషేధ చట్టాన్ని వ్యతిరేకిస్తూ గత నెలలో 10 లక్షల మంది మహిళలు ప్రదర్శనలు జరిపారు. అబార్షన్లు నిషేధించే విషయం ఇప్పుడు అక్కడ ఎన్నికల్లో ప్రధానాంశంగా ముందుకు వచ్చింది.

ఇలాంటి కుటుంబ వ్యవస్థనిచ్చిన వివాహ వ్యవస్థను ఏమనాలి?

డేవిడ్ బ్యాంకెన్ హార్న్ రాసిన "ఫాదర్‌లెస్ అమెరికా" అనే పుస్తకం న్యూయార్క్‌లోనే కాదు మొత్తం అమెరికా వివాహ వ్యవస్థ మీదే చర్చను లేవదీసింది. 2002 నాటి సర్వే ప్రకారం నూటికి 69 మంది పిల్లలు తమ 18 ఏళ్ళలోపే ఇద్దరు తండ్రులు, ఇద్దరు తల్లుల మధ్య బతుకుతున్నారు. నూటికి 40 మంది పిల్లలు తండ్రుల్లేని ఇళ్ళల్లో తండ్రి ఎవరో తెలియని తనంలో బతుకుతున్నారు. ఈ రోజున ఆ పిల్లలు చదివే బడిలో ఎవరు ధనవంతులు, ఎవరు పేదవాళ్లని చర్చగాదు... తల్లీ తండ్రీ ఇద్దరూ ఉన్న పిల్లలు ఎవరనే చర్చ జరుగుతోంది.

ప్రపంచంలోని దాదాపు అన్ని సమాజాలు కష్టించి, శ్రమపడి తమ సమాజాల్ని, నాగరికతల్ని నిర్మించుకున్నాయి. అమెరికా మాత్రం వెస్టిండీస్‌ను, రెడ్ ఇండియన్లను, నల్లజాతి వారిని కబళించినట్లు ఇతరుల సమాజాన్ని, సంస్కృతుల్నీ, నాగరికతల్ని ఆక్రమించుకుని కూడా, విస్కీ, జిన్ను, రమ్ము కాక్‌టెయిల్ చేసినట్లు కలగాపులగం చేసి అదే మా సంస్కృతి అంటోంది. బహుశా అందుకే అక్కడి సంస్కృతి సంకర వంకర టింకర సంస్కృతి. దాని ఫలితంగానే పెళ్ళికి ముందే డేటింగ్‌ల పేరిట విచ్చలవిడితనమైంది. ఇంట్లోను విస్తృత లైంగిక సంబంధాలు, బయటకు పోతే విస్తృత సంబంధాలు. ఇంట్లో వున్న వాళ్ళలో ఎవరు తన స్వంత తల్లో, స్వంత తండ్రో, ఎన్నో తల్లో, ఎన్నో తండ్రో తెలియనితనం తెచ్చిపెట్టిన అరాచక ధోరణి ఇప్పటి మగ, ఆడలది. అందువల్ల అక్కడ ఆత్మిక బంధాల కంటే శారీరక బంధాల మోతాదు ఎక్కువై త్వరగా పెళ్ళిళ్ళు విఫలమవుతున్నాయి. ఈ విఫలత లోంచి హోమో సెక్సువల్, లెస్బియన్స్ సంబంధాలు-వివాహాలు మొదలయ్యాయి.

ఫిబ్రవరి 22న శాన్‌ఫ్రాన్సిస్కోలో

"విడాకులు పునర్వివాహాల వల్ల కుటుంబ సంబంధాలు చాలా చిక్కుర్కొక్కురుగా ఉంటాయి. దీనివల్ల ఎక్కువగా బాధపడేది పిల్లలు. భార్యాభర్తలు విడాకులైతే రెండోసారి వివాహమాడితే వారి ఇంట్లో మూడు రకాలైన సంతానం ఉంటారు. భర్తకి మొదటి భార్య వల్ల కలిగిన పిల్లలు, అలాగే భార్యకు మొదటి భర్త వల్ల జన్మించిన సంతానము. ఆ తర్వాత ప్రస్తుతపు భర్తతో కలిగిన పిల్లలు ఉంటారు. ఈ పిల్లలు ఒకరికొకరు ఏ విధంగా సంబంధం కలిగి ఉంటారు? ఏమని పిలుచుకుంటారు? అందరూ అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లే. కాని అందరి హోదా ఒకటి కాదు. ఇద్దరికీ కలిసి పుట్టిన వారు మాత్రమే అన్నదమ్ములు, అక్క చెల్లెళ్ళు. భర్త మొదటి భార్య సంతానంలో వారు కూడా ఒకరికొకరు అన్నదమ్ములే, అక్క చెల్లెళ్లే. అదే విధంగా భార్య మొదటి భర్త సంతానం కూడా వారిలో వారు అన్నదమ్ములు అక్కచెల్లెళ్ళు సోదర సోదరినులు. కాని భర్త మొదటి భార్య సంతానానికి, భార్య మొదటి భర్త సంతానానికి వరుసలేమిటి? ఉమ్మడి సంతానానికి, విడి సంతానానికి వరుస సంబంధాలేమిటి? ఉమ్మడి సంతానం, విడి సంతానం పరస్పరం అర్ధ సోదరులు, అర్ధ సోదరినులు అవుతారు. వీరికి ప్రస్తుతపు తల్లిదండ్రులలో ఒకరు (తల్లి గాని, తండ్రిగాని) ఇరువురు పిల్లలకు చెంది ఉంటారు. కాని భర్త విడి సంతానం, భార్య విడి సంతానం మాత్రం పరస్పరం సంబంధం లేని వారు అంటే వారి మధ్య ఎవరిలోను ఏ ఒక్కరి (తల్లి గాని తండ్రిగాని) రక్తం ఉమ్మడిగా లేదు. వారిని మారుటి సోదరులుగాను (స్టెప్ బ్రదర్), మారుటి సోదరినులుగాను (స్టెప్ సిస్టర్) చెప్పుకుంటారు. భార్యాభర్తల ముందు తరం వారిని చూస్తే తాతముత్తవులు, తండ్రితరపున, తల్లి తరఫున బంధువులతో సంబంధాలెలా ఉంటాయో ఊహించడం కష్టం. ఇంతకంటే ఎక్కువ లోతుగా ఈ విషయాన్ని గూర్చి రాస్తే మీరు తలనొప్పి తెచ్చుకుంటారు. అందుకని వదిలేస్తున్నా."

(ప్రొ॥ వి.వి.కృష్ణారావు, నేను చూసిన అమెరికా నుంచి)

ఈ యువకులిరువురూ నవదంపతులు

లెస్బియన్ లారా బావురా అనే మహిళ స్వలింగ వివాహితులకు విందు ఇచ్చారు.

లారా తనతో ఎనిమిది సంవత్సరాలుగా కాపురం చేస్తున్న మహిళను అంతకు ముందు ఆర్రోజుల క్రితం పెళ్ళి చేసుకుంది. ఆమె తన ఐదేళ్ళ కూతురితో విందుకు హాజరయ్యింది. "ప్రతి ఒక్కరూ కుటుంబమెలా ఉంటుంది అని చర్చిస్తున్నారు. ఇదిగో మా కూతురికి ఇలా ఓ కుటుంబాన్నిస్తున్నాం" అని లారా అన్నారు.

న్యూయార్క్‌లో లెస్బియన్ నీయర్న్‌బెర్గ్ అనే స్త్రీ ఫిలిప్ హెర్నాండెజ్, జేమ్స్ స్లేయిటన్ అనే ఇద్దరు హోమోసెక్సువల్స్‌తో కలిసి ఉంటోంది. ఈ ఇద్దరు మొగోమోలకు ముగ్గురు కుమారులు. ఆ ఇద్దరూ మగమహారాజుల్లా తమ సైకియాట్రిస్టు ఉద్యోగాలకు బయటకెళ్ళిపోతే ఈ లెస్బియన్ నీయర్న్ ఇంటిపట్టునుండి ఆ ముగ్గురు పిల్లల ఆలనాపాలనా చూస్తోంది. ఆమెక్కూడా మరో ఆడతోడు (లెస్బియన్) దొరగ్గానే కాపురత్రయం, కాపుర చతుష్టయంగా మారాలని ఈ ముగ్గురి అగ్రిమెంటు. ఇదొక విచిత్ర కుటుంబం.

హోమో సెక్సువల్ కుటుంబాలలోనివారు పిల్లలు దత్తత ద్వారా, లెస్బియన్ కుటుంబాలు దత్తత సౌకర్యంతో పాటు, కృత్రిమ గర్భధారణ ద్వారా పిల్లల్ని కలిగించుకుంటారు. ఇదీ కుటుంబమే.

ఫ్లోరిడాలో లిండా ఫోర్సితేకి గత భర్త ద్వారా ఒక కొడుకున్నాడు. ఈమె, మగాడిగా మారే సెక్స్ మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న ట్రాన్సెక్సువల్ మైఖేల్ కాంట్రాస్‌ను పెళ్ళాడింది. కానీ కాంట్రాస్ పూర్తి మగాడు కాలేదు. ఆమె శరీరావయవాల్లో ఆడతనం పోలేదు. కాబట్టి ఇది "ప్రో-గే మారేజ్'. ఈ కాపురంలో కూడా లిండా కృత్రిమ గర్భధారణ ద్వారా మరో ఆడపిల్లను కన్నది. ఇద్దరికీ గొడవొచ్చి విడిపోయారు. కోర్టు పిల్లలిద్దర్నీ కాంటరాస్ మైఖేల్ వద్ద ఉంచాలని తీర్పు ఇచ్చింది.

కోలరాడోలో చెరియల్ క్లార్క్ అనే ఫిజీషియన్ అయిన యువతి తన లెస్బియన్ లవర్ ఎల్సేమెక్ లాయిడ్ కలిసి ఒక చైనా పసిపాపను దత్తత తీసుకుని ఎనిమిదేళ్ళు పెంచారు. లెస్బియన్ జంటకు తగవొచ్చి విడిపోయారు. డా॥ క్లార్క్ అప్పుడప్పుడూ వచ్చి పాపను చూసుకో అంతే అంది. మెక్‌లాయిడ్‌కి కోపమొచ్చింది. ఇద్దరూ కోర్టుకెక్కారు. జడ్జీ జూన్ కాలిన్ ఇద్దరికీ సమాన సంరక్షణా బాధ్యత, నిర్ణయాధికారమిస్తూ తీర్పు చెప్పాడు.

ఉత్తర డకోటాలో వాలరీ డెమరాన్ అనే మహిళ తన భర్త నుండి విడాకులు తీసుకుంది. పిల్లలిద్దర్నీ అప్పుడప్పుడు చూసుకునే వీలు కల్పించింది. డెమెరాన్ లెస్బియన్ సంబంధాల్లోకి వెళ్ళింది. అప్పుడు కోర్టు ఆ పిల్లల్ని తండ్రి వద్దకు వెళ్ళాలని చెప్పింది. ఆమె అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్‌కి అప్లయ్ చేస్తే ఆ పిల్లలిద్దర్నీ లెస్బియన్ పార్టనర్‌షిప్‌లోని తల్లి దగ్గరకే పంపాలని తీర్పు ఇచ్చింది. అలబామా, మిస్సిసిపీ, నార్త్‌కరోలినా, వర్జీనియా రాష్ట్రాల్లోని కేసులపై ఈ తీర్పు ప్రభావం పడింది. కేవలం సంరక్షురాలి లైంగికపర ప్రవర్తన పిల్లలపై చెడు ప్రభావాన్ని కలిగిస్తాయనే పాయింటొక్కటే చాలదని వ్యాఖ్యానించాయి. అందుకని ఆ పిల్లలకు తల్లీ, తల్లి ఆడతోడు దగ్గరకే పంపారు. అమెరికాలోని ఆడ-మగ దంపతీ వివాహాలు విఫలమైనట్లే... ఈ వింత విస్తృత ధోరణులు గే-, ప్రో-గే వివాహాలు కూడా విఫలమవుతున్నాయి.

ఈ లెస్బియన్, హోమోసెక్సువల్స్‌ను, ప్రో-హోమో, ప్రో-లెస్బియన్ సంబంధాలను మాటవరసకు పాజిటివ్‌గా అర్థం చేసుకుందాం. పురుషాధిక్యపు, అహంకారపు గృహహింసలు భరించీ... భరించీ అమెరికన్ అతివలు కొందరు ఈ లెస్బియన్ మార్గాన్నెంచుకున్నారనుకుందాం. తాను భార్య నుంచి తగినంత ప్రేమానురాగాలు పొందలేకపోవటం వల్ల హోమోలుగా మారారనుకుందాం. ఈ రెండు సమస్యలకూ అసలు పరిష్కారాలను ఎదుర్కోలేక పక్కదారి 'చైతన్యాలు'గా అనుకోవాలి. అసలు వివాహ వ్యవస్థలో-కుటుంబ వ్యవస్థలో ఏది కోల్పోయారో అది తిరిగి నెలకొంటే గానీ ఈ ధోరణులు నెమ్మదించవు.

అమెరికన్ పాలకవర్గాన్నొదిలేస్తే... సామాన్య పౌరసమాజం తామేది కోల్పోయామో ఇంకా పూర్తిగా మత్తువీడలేదు గానీ... ఇది బాగోలేదని మాత్రం భావిస్తున్నారు. ఓ మంచి కుటుంబ వ్యవస్థను, వివాహ వ్యవస్థను కోరుకుంటున్నారు. ఇటీవల లాస్‌ఏంజెల్స్ టైమ్స్ పత్రిక నిర్వహించిన ఒక సర్వేలో 24 శాతం మంది అమెరికన్లు స్వలింగ వివాహాలను సమర్థిస్తున్నారు. ప్రకృతి విరుద్ధంగా ఉండే వివాహాలను 34 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. సమర్థించేవారిలో అత్యధికులు 18-29 సంవత్సరాల నడుమ వయస్సు గల వారే. ఉడుకురక్తం ఉరకలేసేవారే. బాధ్యతలు పెరిగి, ఆలోచించగలిగే వయస్సు వచ్చినవారు ఈ విధానాలను వ్యతిరేకిస్తున్నారు. స్వలింగ వివాహాలను వ్యతిరేకించే "ఫ్యామిలీ ప్రొటెక్షన్ సెల్", "మ్యారేజ్ కౌన్సిలింగ్ సెంటర్స్", "సేవ్ ద మ్యారేజ్" లాంటి సంస్థలు ఏర్పడి తమవంతు కృషి చేస్తున్నాయి. స్త్రీ-పురుష విశృంఖల సంబంధాల్ని హాట్‌హాట్‌గా చూపించే హాలీవుడ్ సినిమాలు, నిర్మలమైన ప్రేమ కథాంశంతో వచ్చిన 'ది టైటానిక్', ఉమ్మడి కుటుంబ మానవీయ సంబంధాలను ఎత్తి చూపే 'ఫిలిడోల్ఫియా' లాంటి సినిమాలనూ చూపుతున్నాయి. సమాజంలో ఇప్పటికున్న అన్ని ధోరణులూ స్త్రీకే భారమయ్యాయి. అభద్రతా భావం, ఆర్థిక భారం, పురుషులకూ మానసిక వత్తిడి, ఒంటరితనం, ప్రేమానురాగాల లేమి... వగైరా కారణాలతో తిరిగి పునరాలోచనలు మొదలైనట్లు తోస్తోంది. ★

"ఆలోచనా వైశాల్యం, సమాజ స్థాయి నుండి కుటుంబ స్థాయికి, కుటుంబ స్థాయి నుండి వ్యక్తి స్థాయికి పడిపోయినప్పుడు వ్యక్తిగతమైన అంశాలే ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. అందులో భాగంగానే వివాహ వ్యవస్థ కూడా మారిపోతుంది. అమెరికా విషయంలో అదే జరిగింది. తోటి సహచరి/సహచరుని మనసా, వాచా, కర్మణా ప్రేమించడం లేక అర్థం చేసుకోవడం అనే ఆలోచన కూడా అమెరికన్ వివాహ వ్యవస్థలో లేదు. వస్తు ప్రపంచపు మాయ, తళుకు బెళుకులతో మొదలైన వివాహం, దాదాపు 48 శాతం అమెరికన్ల విషయంలో మూన్నాళ్ళు గడవకముందే కూలిపోతున్నదనేది ప్రస్తుతం సామాజిక శాస్త్రవేత్తలందరినీ కలవరపెడుతున్న అంశం. విడాకుల రేటు ఇంత అధికంగా వుండేదానికి కారణాలేమిటి అని అందరూ తలలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఇందుల్లో నిజం లేకపోలేదు. ఏది ఏమైనా ప్రస్తుత అమెరికన్ ఆ మాటకొస్తే, పాశ్చాత్య ప్రపంచపు వివాహ వ్యవస్థ పరిస్థితి ఇంచుమించుగా ఇలాగే వుంది.
("అమెరికాలో నీడలూ - జాడలు" - రవి)

బాబాయ్.. నీకు పెల్లి సూపులంట..!

పుప్పాల మట్టయ్య

పొద్దుగాల బ్రష్ చేసుకుంటుండగా సెల్ రింగయ్యింది. ఇంత పొద్దుగాలే ఎవరబ్బా ఫోన్‌చేసింది అని సెల్లో నెంబర్ జూసిన. మా వూరు నెంబరుంది. మా అన్న గిట్ల ఫోన్ చేసిందాని ఆన్‌చేశా. అట్నుండి 'బాబాయ్ నీకు పెల్లి సూపులంట ఇంటికెప్పుడొస్తవ్' అంటూ మా అన్న బిడ్డ సృజన గొంతు వినిపించింది. గా పిల్ల వయస్సు ఎనిమిదేళ్లయినా ఎనభైయేళ్ల అనుభవం ఉన్నట్లు మాట్లాడుద్ది. "గిప్పట్లో రాను ఎలక్షన్ డ్యూటీ ఉంది. సెల్వాలు ఇయ్యట్లేదు" అని జవాబ్ జెప్పిన. "అబ్బా... నువ్వంతే లేయ్యా.. ఒక్కసారి వస్తే నాలుగైదు నెలల దాంకా రావు. ఇక్కడ నాయనమ్మకు పెయ్యి గిట్ల మంచిగ లేదు. గీనడ్మ ఒక్కసారి వచ్చి పోరాదయ్య" అని బబుల్‌గం తీర్న సాగ దీసింది. దీనితో ఎక్కువసేపు మాట్లాడితే తిట్టుడు షురూ జేస్తదని "వచ్చే వారం వస్తలే" అని ఫోన్ పెట్టిన. పెల్లిచూపుల ఖబురు వినంగానే జరంత పరేషానైనా. ఇంతకు ముందు మా ఫ్రండ్స్ పెల్లిచూపులకు వాళ్లతో కల్సిపోయినప్పుడు ఎదురైన చిత్రమైన అనుభవాలు ఒక్కసారిగా యాదికొచ్చినయ్.

గాదినం మా ఫ్రండ్ శ్రీనుగాడి పెల్లిచూపులకు పొయినం. శ్రీనుగాడోల్ల వూరుకు 10 కిలోమీటర్ల దూరమే ఉండటంతో నేను, శ్రీను, వాళ్ల అన్న, అమ్మ, వాళ్ల బాబాయి ఆటోలో పొయినం. పోంగనే కాల్లు కడుక్కునేందుకు నీళ్ళిచ్చింద్రు. కాల్లు కడుక్కుని కూసున్నం. జరసేపు గవీ గివీ ముచ్చట్లు బెట్టినరు. అమ్మాయి వాల్ల తమ్ముడు మంచినీళ్లు ఇచ్చిండు. నీల్లు తాగినం. ఈలోగా అమ్మాయి చాయితీస్కొచ్చింది. చాయితాగినం. అమ్మాయి జరసేపు మా ముందు ఉన్న చైర్ల గూసున్నది. "అమ్మాయితో ఏమైనా మాట్లాడతరా?" అని అన్నడు అమ్మాయి వాల్ల బంధువు. "అమ్మాయి ఏంచదువుకుంది?" అన్నడు శ్రీనుగాడి వాళ్ల అన్న. "పద్దాంక సదివింది" అన్నడు అమ్మాయి ఆల్లనాన్న. "తర్వాత సదివియ్యలేదా?" అన్నది శ్రీనుగాడి ఆల్ల అమ్మ. "సద్వియలేదు. మిషన్ నేర్సుకుంటుంది" అన్నడు వాళ్ల నాన్న. అమ్మాయివాళ్ల తరుపున వచ్చిన పెద్దాయన "అబ్బాయి యేం సద్వుకుండు" అన్నడు. "టీచర్ ట్రైనింగ్ చేసిండు" అన్నడు. అమ్మాయివాళ్ల నాన్న ఆశ్చర్యంగా "ఐటిఐ చేయలేదా?" అన్నడు. గా మాట అనంగనే శ్రీనుగాడికి కళ్లు తిర్గినయ్.. కుర్చీలకెల్లి కాళ్లు పైకెత్తిండు. రెండు చేతులతో జుట్టు పీక్కొని బట్టలు చింపుకుని ఆఆఆఆ...అని లాసిగ అర్సి, ఒక్కసారే ఫిట్స్ వచ్చిన తీర్న కళ్లు తేలేసిండు. నాకు మస్తు భయమేసింది. గిడికేమైందాని పరేషాన్ అయినా. నేను జర తేరుకుని ఆని మొఖంమీద నీల్లుకొట్టి లేపి "ఏమైందిరా శీనుగా" అని అడిగిన. "గదేం ప్రశ్నరా గట్ల అడిగిండు. బిఇడి చేస్తినా మగడా అంటే ఐటిఐ చేయలేదా అంటడు" అన్నడు శీనుగాడు. అమ్మాయి వాళ్ల నాన్న, ఆళ్లతరుపున వచ్చిన పెద్దమడిసి లోపలకు బోయి యేదో మాట్లాడుకున్నరు. జరైనంక బయటకు అచ్చింద్రు. రొండ్రోజుల తర్వాత ఖబురు జేస్తంలే అన్నరు. బయల్దేరి ఇంటికి అచ్చినం.

* * *

మల్లికార్జున మంచి దోస్తు. ఆడ్ని మల్లి అని ముద్దుగ బిలుస్తమ్. మల్లికి పెల్లిచూపులు. సోమారం నాడు పిల్లని జూసేందుకు పోవాలని నాకు జెప్పిండు.

(మిగతా 15వ పేజీలో)



డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి

ప్రమాదాలతో దుర్మరణాల జోరు

"ఈ మధ్య టీవీ పెట్టినా, పేపరు విప్పినా రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణాల వార్త లేని! ఏ వాహనం ఎక్కాలన్నా, ఊరికెళ్ళాలన్నా భయంగా వుందే సుజ్జీ!" అంది లలిత ఇంట్లో అడుగు పెడుతూనే.

"ఏమైందే రోడ్డు మీద ఏమైనా యాక్సిడెంటు చూశావా?" అడిగాన్నేను.

లలిత ముఖం భయంతో బెదిరి పోయినట్లుగా వుంది. ఇంతసేపు గమనించలేదు నేను.

"ఏమైందే?"-ఆత్రంగా అడిగాన్నేను.

"త్రుటిలో తప్పిపోయిందనుకో. నేను కూర్చున్న ఆటో కాస్సేపయితే బస్సు కిందికి పోయేది!" అంది లలిత వణికిపోతూ. నేనేమో అది చూసి భయపడిపోతున్నాను. కాని ఆటోడ్రైవరు మాత్రం "ఎందుకమ్మా అంత భయపడిపోతారు. చావంటే అంత భయమెందుకు? అంటాడు. అతని గుండె నిబ్బరం చూసి ఆశ్చర్యమైంది నాకు. మృత్యువు కండ్లముందు దర్శనమిచ్చి క్షణంలో అదృశ్యమైందే అని నేను పడుతున్న పరేషాన్ అతనిలో కాస్తంత కూడా కన్పించలేదు నాకు" అంది లలిత తనను తాను సంభాళించుకుంటూ.

"అంతేనే! డ్రైవర్లకు మన భయం తేలికగానే వుంటుంది. అయినా ఈ మధ్య ఎందుకోగాని రోడ్ల మీద యాక్సిడెంటులు ఎక్కువే కనిపిస్తున్నాయి. లారీ వ్యానుకు ఢీకొన్నదనో, బస్సు, కారూ గుద్దుకున్నాయనో బస్సు బోల్తా పడిందనో ప్రతిరోజూ ఎన్నో వింటున్నాం, చదువుతున్నాం. ఎంతోమంది దుర్మరణం పాలవుతున్నారు. ఒక్కొక్కసారి మొత్తం కుటుంబం యాక్సిడెంటులో బలవుతున్నారు. పెండ్లికి పోతున్న పెండ్లి కుమారులు గాయాలపాలై చనిపోతున్నారు. పెండ్లికొడుకు, పెండ్లికూతురు మరణిస్తున్నారు. సరదాగా మోటర్ బైకుల మీద పోతున్న యువతీ యువకులు లారీ గుద్దుకొని అక్కడికక్కడే ప్రాణాలు విడుస్తున్నారు..." అని నేను అంటుండగానే లలిత మధ్యలోనే అందుకుంది - అసలు చూడబోతే గుండెనొప్పి, క్యాన్సర్ వ్యాధుల కన్నా ఈ ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మరణిస్తున్నారేమోననిపిస్తుందే!" "నిజమే! రోజూ వినే మరణవార్తలతో అట్లానే అనిపిస్తుంది. ఇంతకుముందు అమెరికా వంటి దేశాల్లో రోడ్డు ప్రమాదాల్లో జనం హార్ట్ అటాక్ వంటి రోగాల కన్నా ఎక్కువ సంఖ్యలో చనిపోతారని వినేవాళ్ళం. అంటే సహజ మరణాల కన్నా ఈ రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మరణిస్తున్నారని అంటారు. ఇప్పుడు మన దేశంలోనూ అదే జరుగుతున్నది. పాపం! మొన్న లారీలో కూలికని పోతున్న జనం రోడ్డు ప్రమాదంలో చనిపోయారని విని చలించిపోయాన్నేను. అట్లా ఎంతోమంది అమాయకులు దుర్మరణం పాలవుతున్నారు. చెప్తుంటే నా కంఠం రుద్ధమైంది. "అంతెందుకు! ఆ మధ్య సినీనటి సౌందర్య చనిపోవడం టీవీలో చూసి మనమంతా చలించిపోలేదా! పాపం! అప్పుడే బయలుదేరిందో లేదో నిమిషాల్లో ఆ హెలికాప్టర్ కూలటం మంటలు లేవటం నామరూపాల్లేకుండా చావటం చాలా విచారం కలిగించిందే. జాగ్రత్త లేకుండా వ్యవహరించటం వల్ల ఇట్లా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉత్త పుణ్యానికి జనం చనిపోతున్నారు" లలిత కండ్లు చెమ్మగిల్లాయి. సౌందర్య అంటే దానికి చాలా ఇష్టం.

"లల్లీ! వాహనాలు సరైన కండిషన్లో లేక పోవటం ఒక కారణం అనుకో ఈ ప్రమాదాలకు. అది గాక డ్రైవర్లు చాలా అజాగ్రత్తగా నడపటం కూడా ఓ కారణమే. వేగంగా తోలటం, ముందున్న వాహనాన్ని దాటిపోవాలనే పరుగుపందాల ధోరణి కూడా ప్రమాదాలకు కారణాలు. అంతేకాదు. డ్రైవర్లు ఒక్కొక్కసారి తాగి వుంటారు. తాగిన మత్తులో వాహనాలను నడిపి ఢీకొట్టటం చేస్తారు. కొంతమంది డ్రైవర్లు వాహనాలను నడిపిన ఒత్తిడు లతో తాగుడుకు అలవాటు పడ్డారు. అస్సలు నువ్వు గమనించావో లేదో - హైవేల మీద దాబాలని వుంటాయి. ఆ దాబాలో భోజనంతో పాటు అన్నిరకాల మద్యాలను సరఫరా చేస్తుంటారు.." నా మాట పూర్తికాక ముందే -

"ఈ తాగటం రోజురోజుకు ఎక్కువవుతున్నదే. దాంతోనే చాలా ప్రమాదాలు జరుగుతున్నాయేమోననిపిస్తుంది" అంది లలిత. దాని ముఖం మీద విచార రేఖలు కన్పించాయి. "అంతేకాదు లల్లీ! డ్రైవర్లకు విశ్రాంతి అవసరం లేదనుకుంటారు చాలా మంది. వాళ్ళేం శారీరక కష్టం చేస్తున్నారని! అని అంటారు. కాని వాహనం నడపటమంటే మెదడుకు, నరాలకు చాలా అలసట కలిగిస్తుందని, వాళ్ళకు శారీరక కష్టం చేసే వాళ్ళ కంటే ఎక్కువ విశ్రాంతి అవసరమని గుర్తించరు. రాత్రి సరిపోను నిద్ర లేకపోవడంతో కూడా చాలా ప్రమాదాలు జరుగుతున్నాయనిపిస్తుంది. వాహనాల యజమానులు డ్రైవర్లకు నిద్ర, విశ్రాంతి అవసరమని గుర్తించరు. వాళ్ళతో ఎన్నో గంటలు పని చేయించుకుంటారు. దాంతో విశ్రాంతి లేకపోవడంతో అలసట, ఒత్తిళ్ళతో చాలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయనిపిస్తుంది. వాహనం నడపటంలో ఇదిగో ఇన్నిగంటలు అనే నియమాన్ని పాటించాలి. అప్పుడు ఈ ప్రమాదాల ఉధృతం తగ్గిపోతుందే మో! రక్తపుటేర్లు ఆగిపోతాయేమో..." అన్నాన్నేను సాలోచనగా. ★

జీపు

వేంపల్లె గౌస్

శ్రీధర్ కొండాపురంలో టీచర్‌గా పని చేస్తున్నాడు. బనగానపల్లెలో నివాసముంటున్నాడు. ఇక్కడి నుండి కొండాపురం 65 కిలోమీటర్లు. మళ్లీ అక్కడి నుండి రెండు కిలోమీటర్లు నడవాలి. రోజూ అంత దూరం బస్సులో వెళ్లి రావాలంటే బేజారుగా వుంటుంది. పోనీ కొండాపురంలోనే వుందామా అంటే పుట్టిన ఊరును వదలడం శ్రీధర్‌కిష్టంలేదు. ఆ రోజు బస్టాండుకు వచ్చేసరికి ఆరున్నరయ్యింది.

అంతలోనే బస్సు వచ్చింది. డ్రైవర్, కండక్టర్ టిఫిన్ చెయ్యడానికి వెళ్లారు. శ్రీధర్ బస్సులో కూర్చొని పేపరు తిరగేయసాగాడు. అయిదు నిముషాలకు ఓ జీపు వచ్చి పక్కనే ఆగింది. జీపు డ్రైవర్ 'కొండాపురం... కొండాపురం...' అని అరవసాగాడు. బస్సు డ్రైవర్ కోసం చూస్తే అతను టిఫిన్ చేస్తూ కనిపించాడు. 'సరేలే' అనుకొని శ్రీధర్ మళ్లీ పేపర్లో తలదూర్చాడు. అంతలో ఆగివున్న జీపు డ్రైవర్ వచ్చి, "మీరెక్కడికి వెళ్లాలి సార్?" అనడిగాడు. "కొండాపురం వెళ్లాలి" అని సమాధానమిచ్చాడు శ్రీధర్. "అయితే మా జీపు ఎక్కండి సార్. బస్సుకంటే త్వరగా వెళ్లొచ్చు. టికెట్ కూడా తక్కువే" అని బతిమలాడాడు. కాసేపు ఆలోచించి జీపులో ఎక్కాడు శ్రీధర్. జీపు కదిలింది. దారిలో డ్రైవర్ మాంచి పాటలు పెట్టాడు. జీపు స్పీడ్‌గా పోతోంది. ఇకపై జీపులోనే వెళదామనుకున్నాడు శ్రీధర్. అంతలోనే మర్రి పల్లె వచ్చింది.

జీపు డ్రైవర్ "కొండాపురం... కొండాపురం" అని మళ్లీ అరిచాడు. 'కొండాపురమా..' అంటూ నలుగురైదుగురు ఎక్కారు. 'కొద్దిగా జరగండి సార్' అంటూ అందులోనే వాళ్లని కూర్చోబెట్టాడు. ఇబ్బందిగా అనిపించింది శ్రీధర్‌కి. కానీ ఆ పాటల మత్తులో ఏమీ పట్టించుకోలేదు. అలా కొద్దిదూరం వెళ్లాక కుమ్మణంపల్లె వచ్చింది. అక్కడ మరో ఐదారుగురు ఎక్కారు.

ఈసారి మరీ ఇబ్బందిగా అనిపించింది శ్రీధర్‌కి. అతని కాలు నిలబడిన వాళ్ల కాళ్ల మధ్యలో ఇరుక్కుపోయి తిమ్మిరెక్కింది. ఎంత అరిచినా ఆ పాటల మధ్య ఎవరూ పట్టించుకోలేదు. కనీసం సీట్లో కదలడానికి కూడా వీల్లేదు. 'జీపు ఎక్కి ఎంత పొరపాటు చేశాను. అయినా స్పీడుగా వెళ్తోంది కదా. ఊరు త్వరగా వచ్చేస్తుందిలే' అనుకున్నాడు.

అంతలోనే నంది మండలం వచ్చేసింది. మళ్లీ డ్రైవర్ 'కొండాపురం... కొండాపురం...' అని అరిచాడు. ఈసారి జనం పైన, కింద ఎక్కేశారు. జీపు నిండుగా వుంది. మరికొందరు జీపుకి వేలాడుతున్నారు.

శ్రీధర్‌కి కనీసం గాలి కూడా తగలడంలేదు. చెమటతో చొక్కా అంతా తడిసిపోయింది. డ్రైవర్ బ్రేకులు కూడా వేయకుండా స్పీడ్‌గా వెళ్తున్నాడు. ఇంకా సగం దూరం కూడా రాలేదు. 'కొండాపురం ఎప్పుడొస్తుందా?' అని ఎదురుచూస్తున్నాడు శ్రీధర్.

అంతలో జీపును చిన్న గుంతలోకి దింపాడు డ్రైవర్. బండి ఒక్కసారిగా ఊగింది. జనమంతా కేకలుపెట్టారు. ఇద్దరు, ముగ్గురు కింద పడిపోయారు. అయినా డ్రైవర్ ఇవేమీ పట్టించుకోలేదు. అందరూ అతన్ని తిట్టినా లాభం లేకపోయింది. అంతలోనే ఎదురుగా వస్తున్న జీపు డ్రైవర్, 'దారిలో స్క్వాడ్ వుంది' అని చెప్పాడు.

"ఏంటి? స్క్వాడ్ వుందా? అయితే ఎలా? ఓ అరగంటసేపు ఇక్కడే ఎక్కడో చాటుగా బండి పెట్టేస్తా.." అని జీపుని చాటుగా ఆపాడు.

టైం అయిపోవచ్చింది శ్రీధర్‌కి. గడియారం వైపు చూస్తే ఇక అరగంట మాత్రమే వుంది. అందరూ, "టైం అయిపోతోంది. తొందరగా పదవయ్యా" అంటున్నారు. "వుండండి సార్. మీకేమాత్రం లేటు కాకుండా మరింత స్పీడుగా మిమ్మల్ని తీసుకెళ్తాను" అన్నాడు డ్రైవర్.

అంతలోనే ఆర్‌టిసి బస్సు వచ్చి ఆగింది. శ్రీధర్‌తో సహా అందరూ కొండాపురానికి టికెట్ డబ్బులు ఇచ్చేశారు. అందుకే ఆ బస్సు వచ్చినా ఎవరూ పట్టించుకోలేదు.

శ్రీధర్ 'డబ్బులు పోయినా ఫర్వాలేదు. ఈ జీపులో నేనుండలేను' అనుకొని మళ్లీ బస్సెక్కాడు. బాగా అలిసిపోవడంతో వెనుక సీట్లో కూర్చొని రెప్పవాల్చాడు. కొద్దిసేపటికే బాగా నిద్రపట్టింది. కండక్టర్ పిలుపుతో ఈ లోకంలోకి వచ్చిన శ్రీధర్ మెల్లగా బస్సు దిగాడు. దగ్గర్లో కొంతమంది గుమిగూడి వుండటం గమనించాడు. విషయమేంటో కనుక్కుందామని అటుగా వెళ్లాడు. అంతకుముందు తను ఎక్కిన జీపు బోల్తాపడి పదిమంది చనిపోయారు. వారి బంధువులంతా శోకాలు పెడుతున్నారు. శ్రీధర్‌కి 'పాపం' అనిపించింది. పది నిమిషాలు ముందుగా వెళ్దామని ఆశపడితే నిండు జీవితాలు బలైపోయాయి కదా' అనుకుంటూ స్కూల్ వైపు నడిచాడు.



చిన్నారి చిత్రకారులు



టేకి దీపక్,
7వ తరగతి,
స్వాతి విద్యానికేతన్,
జగద్గిరి గుట్ట.



ఎం.డి.ఆయుబ్‌ఖాన్,
7వ తరగతి, ఎల్‌హెచ్ స్కూల్,
పెద్దాపురం.

కె.తిరుమల రావు,
7వ తరగతి, రైల్వే స్కూల్,
కాశీబుగ్గ.

రామ్ శ్రీ



ఆమె పేరేంటబ్బా!

చిన్నారులూ....పక్కన ఓ బొమ్మ వుందికదా. అందులో ఎవరున్నారు? ఓ అమ్మాయి వుంది కదూ. ఆ అమ్మాయి పేరు కూడా ఆమె మొహంలోనే వుంది. అదేంటో చెప్పకోండి చూద్దాం. అర్రే! అలా చూస్తారేంటి? అక్షరాలు అంత స్పష్టంగా కనిపిస్తుంటేను. సరే మమ్మల్నే చెప్పమంటారా? ముందు ప్రయత్నించండి. ఎంతకీ తెలీకపోతే పుస్తకం తిరగేసి చూడండి.

మ్యాజిక్ మ్యాజిక్

జవాబు: CAROLINE

చుక్కలు కలిపి చూడండి



మీ స్కూలు ఎలా వుండాలి?

నేస్తాలూ... మీ స్కూలు ఎలా వుంటుంది? మాష్టార్లు బాగా చెప్తారా? అన్ని సౌకర్యాలు వున్నాయా? అందరు మాష్టార్లు వున్నారా? ఇంకా మీ బడిలో ఏం వుంటే బావుంటుందనుకుంటున్నారు? కార్డుమీద రాసి పంపండి. ఎంచక్కా బొమ్మ వేయించి ప్రచురిస్తాం. మా చిరునామా: బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

గోమయం అంటే...

హాయ్ నేస్తాలూ...! ఈ వారం మీకు చాలా చాలా సులభమైన చిక్కు ప్రశ్న వేద్దామనుకుంటున్నాం. కానీ ఒక షరతు. అదేంటంటే... ఆ ప్రశ్నను అడగంగానే...

చిక్కుప్రశ్న

అంటే వెంటనే టకీమని జవాబు చెప్పాలి. సరేనా. మరి రెడీ... 1...2...3.. 'పిల్లలమయం' అంటే ఏంటి? 'ఓస్! ఇంతాటి ప్రశ్నకేనా అంత సీన్ సృష్టించారు. ఏముంది? పిల్లలతో నిండివుండడాన్ని పిల్లలమయం అంటారు' అంటున్నారు చాలా మంది నేస్తాలు. ఓకే. మరి 'గోమయం' అంటే ఏంటో సెలవిచ్చుకోండి చూద్దాం. ఫరవాలేదు. వారం రోజుల సమయం ఇస్తున్నాం. బాగా ఆ...లో...చిం...చు...కో...వ...చ్చు.

పరగడుపున పది ఇడ్లీలు తినగలరా!

అవునూ! పరగడుపున పది ఇడ్లీలు తినగలిగారా? ఒక్క పదేంటి? ఇంకో పది కలిపి ఇరవై ఇడ్లీలూ అమాంతంగా తినేస్తామంటున్నారు బుజ్జాయిలు. కానీ ఒక్క ఇడ్లీ ముక్క తినేసరికి పరగడుపు లేనట్టేలెక్క. ఇంకెలా తినగలరండీ పది ఇడ్లీలు? సో...ఓడిపోయారు. ఇదే ప్రశ్నను మీ స్నేహితులను కూడా అడిగి చూడండి.

గణిత భాష

మే 23వ తేదీన గణిత భాష చెప్పకున్నాంకదా. అందులో 'పై అరలో పావురము వున్నది' అన్న వాక్యంలో 'పై' స్థానంలో దాని గణిత గుర్తు రావలసి వుంది. కానీ సాంకేతిక లోపం వల్ల 'పి'గా వచ్చింది. చిన్నారి పాఠకులు దానిని 'పై'గా చదువుకోవాలి.

ఎటునుంచి చూసినా ఒకటే!

ముందు నుంచి చూసినా వెనుక నుంచి చూసినా ఒకేలా కనిపించే అంకె ఏంటో తెలిసిపోయిందా? మరయితే చెప్పేకోండి చూద్దాం. 'అదేమంత పెద్ద కష్టం కాదండీ. 1111. ఎటునుంచి చూసినా అలాగే కనిపిస్తుంది' అంటున్నారు కొందరు చిన్నారులు. ఇంతేనా మీ సమాధానం. ఇందులో మార్పేమీ లేదా! అయితే మేం చెప్పేస్తున్నాం. ఇలాంటిదే మరో అంకె కూడా వుంది. అదేంటంటే... అదేంటంటే... 0000. అవునుకదూ. మరదే. వున్న బుర్రను ఉపయోగించకపోతే ఎదుటివాళ్లే గెలిచేస్తారు.

మూడు చేపలు



అనగనగా ఒక చెరువు. అందులో మూడు చేపలు వుండేవి. వాటి పేర్లు దూరదర్శి, కుశాగ్రబుద్ధి, మందబుద్ధి. ఒకనాడు దూరదర్శి మిగిలిన రెండు చేపలతో ఇలా చెప్పాడు. "మిత్రులారా! ఈ సంవత్సరం వర్షాలు లేక మిగతా వాటితోపాటు మన చెరువు కూడా ఎండిపోతోంది. ఆలస్యం చేస్తే మనం జాలరుల చేతికి చిక్కడం ఖాయం. ఈలోపే ఇక్కడి నుండి తప్పించుకుందాం" "అంతవరకూ వస్తే అప్పుడు చూసుకోవచ్చులే..." అంది కుశాగ్రబుద్ధి. మందబుద్ధి అసలు దీని గురించే పట్టించుకోలేదు. వీళ్లతో వుంటే లాభంలేదని దూరదర్శి ఆ రోజే మరో చెరువులోకి వెళ్లిపోయింది.

మర్నాడే ఒక జాలరి చెరువు దగ్గరకు వచ్చాడు. వల వేశాడు. మిగతా చేపలతోపాటు కుశాగ్రబుద్ధి, మందబుద్ధి కూడా వలలో చిక్కుకున్నారు. జాలరి వలను విడదీసి, చచ్చిన చేపలను చెరువు గట్టు మీద పడేస్తున్నాడు. దీన్ని గమనించిన కుశాగ్రబుద్ధి చచ్చిన దానిలా కదలకుండా వుండిపోయింది. అది చచ్చిందనుకున్న జాలరి దాన్ని ఒడ్డుకు విసిరేశాడు. కుశాగ్రబుద్ధి వెంటనే జాలరి కంటపడకుండా నిదానంగా చెరువులోకి జారుకుని ప్రాణం కాపాడుకుంది. ఏ ఉపాయం లేని మందబుద్ధి గిలగిలా కొట్టుకోవడం చూసిన జాలరి దాన్ని బుట్టలో వేసుకున్నాడు.

ఆడ తీతువు ఈ కథ చెప్పి, "ఈ విధంగా హితులు చెప్పిన మంచి మాటలు విననివారు చెడిపోతారు" అంది. అయినా మగతీతువు వైఖరిలో మార్పులేదు. "భార్య ఎంత చెప్పినా వినిపించుకోని మగతీతువు పొగరు అణచాలనుకున్నాడు సముద్రుడు. పెద్ద అలలతో పొంగి గూటిలోని గుడ్లను అపహరించాడు. జరిగిన దానికి ఎంతో బాధపడిన మగతీతువు భక్తి శ్రద్ధలతో తమ రాజైన గరుత్మంతుడిని ప్రార్థించాడు. ఆ పిట్టల దుఃఖానికి గరుత్మంతుడు జాలిపడ్డాడు. వెంటనే వాటి దగ్గరకు వెళ్లి విషయం తెలుసుకున్నాడు. తన మిత్రుడైన సముద్రుణ్ణి పిలిచి అతను తీసుకెళ్లిన గుడ్లను పిట్టల జంటకు ఇప్పించాడు.

కథ చెప్పిన దమనకుడు, "సంజీవకా! నేను చెప్పిన కథ విన్నావు కదా! అలాగే నువ్వు కూడా బలమైన నీ శత్రువును జయించడానికి బుద్ధి బలాన్ని ఉపయోగించాలి. అంతేకాని యుద్ధం చేయడం మంచిదికాదు" అన్నాడు.

దమనకుడు చెప్పిన మాటలు విన్నాడు సంజీవకుడు. "దమనకా! ఎవరికైనా చావు తప్పదు. మన కళ్ల ముందు ఎందరిని చూడడం లేదు? ఉపాయాలు, కుతంత్రాలు పిరికివారికి చెల్లుతాయి. మన మృగరాజు పింగళకుడు బలవంతుడని తెలుసు. వీరుడైనవాడు బలవంతునితోనే యుద్ధం చేస్తాడు. చచ్చినా, బతికినా కీర్తి పొందుతాడు. ఇన్ని మాటలెందుకు? ప్రాణం పోయినా భరించగలను! కానీ మాన హానిని సహించలేను... ఇప్పుడే బయలుదేరుతున్నాను. యుద్ధానికి సిద్ధంగా వుండమని రాజుకు చెప్పు" అన్నాడు సంజీవకుడు నిబ్బరంగా.

తన పాచిక పారినందుకు దమనకుడు సంతోషంగా చిందులేస్తూ పింగళకుని దగ్గరకు పరుగుతీశాడు. అతనికి వున్నవీ లేనివి కల్పించి చెప్పడం మొదలుపెట్టాడు. దాంతో పింగళకుడు అడవి దద్దరిల్లేలా పెద్దగా గర్జించి "ఆ సంజీవకునికి నన్ను ఎదిరించేటంత కండకావరమా! రానివ్వు! దాని అంతు చూస్తాను" అన్నాడు. సరిగ్గా అదే సమయంలో సంజీవకుడు మహా వీరునిలా ఉరకలు వేసుకుంటూ అక్కడకు వచ్చాడు. పింగళకుడు పంజా ఎత్తి దాని మీదకు దూకాడు. సంజీవకుడు కొమ్ములతో దాన్ని ఢీ కొన్నాడు. ఆ రెంటి మధ్య భయంకరమైన పోరాటం జరిగింది. సింహ గర్జనలతో, ఎద్దు రంకెలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. వున్నట్టుండి పింగళకుడు సంజీవకుడి పైకి ఎగిరి పంజాతో దెబ్బ తీయబోయాడు. దెబ్బను సంజీవకుడు తప్పించుకుని పింగళకుడిని కొమ్ములతో పొడిచాడు. ఆ దెబ్బతో పింగళకుడు మూర్ఛపోయాడు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసుకోవాలంటే... ఏడు రోజులు ఆగాలి మరి.

ఎదిగిన వామనుడు

పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ

ఆకాశం మేఘావృతమైంది.

వర్షం పడే సూచనకు గుర్తుగా చల్లగాలి వీస్తోంది.

పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో ప్రధాన రహదారిలో హడావుడి తగ్గింది. వర్షం వస్తుందన్న సూచనతో అందరూ గాబరాగా ముందుకు సాగి పోతున్నారు. వ్యాపార సంస్థల్లో సందడి కూడా తగ్గిపోయింది.

రోడ్డువార మూలన ఎస్.టి.డి. బూత్ ఉంది.

జనసంచారం అంతగా లేని ప్రాంతంలో పసుపు పచ్చని రంగుతో చెక్కలతో నిర్మించిన బూత్ ఒంటరిగా ఉంది. ప్రధాన రహదారికి కాస్త దూరంగా ఉన్న ఈ కేంద్రం వున్న గుర్తుగా రోడ్డు పక్క బోర్డు కూడా ఏర్పాటు చేశారు.

ఎస్.టి.డి. బూత్‌లో రణధావా ఒంటరిగా కూర్చున్నాడు.

అడుగు ఎత్తున చిన్న స్టూలు... ఆ పక్క అంతకు తక్కువ ఎత్తులో వున్న చిన్న బల్లపైన ఫోన్ ఉంది. ఓ మూల చిన్న ఫ్యాను నెమ్మదిగా తిరుగుతోంది.

రెండు అడుగుల ఆరు అంగుళాల ఎత్తున్న రణధావా ఒంటరితనాన్ని ఎక్కువ ఇష్టపడుతుంటాడు. తనలో వున్న వైకల్యం మరింత వంటరితనం కలిగిస్తోంది. చల్లగాలి వీస్తుండటంతో కాలుతో తలుపును దగ్గరగా వేశాడు. చిన్నగాజు ద్వారంలోంచి దూరంగా కనిపిస్తున్న రహదారివైపు దృష్టి సారించాడు.

రాత్రి తొమ్మిది కావడంతో జన సంచారం తగ్గింది.

పక్కన వున్న చిన్న సిల్వరు బాక్సు మూత తీసి అందులో ఉన్న చిల్లరను, డబ్బులను కాలుతో లెక్క పెట్టాడు. నూట అరవై రూపాయలు ఉన్నాయి.

ఇంతలో ఇరవయ్యేళ్ళ అమ్మాయి వచ్చింది.

"ఎస్.టి.డి. ఫోన్ చేసుకోవాలి!" అంటూ ఫోను వైపు చూసింది. ఫోను నేలపైన ఉండటంతో ఒకసారి ఆశ్చర్యపోయింది. తర్వాత చేతిలో వున్న కాగితంలో వున్న నంబరు డయల్ చేసింది. లైను దొరకలేదు..." గాలి వల్ల లైన్లు పాడయ్యాయేమో?" స్వగతంగా అనుకుంది.

"ఏదీ నంబరు?" అని అడిగి ఆమె వద్ద వున్న కాగితంపై నంబరు చూసి కాలివేళ్ళతో ఫోను నంబరు డయల్ చేశాడు రణధావా. చేతి మాదిరిగా కాళ్ళతో అతను చేస్తున్న పని ఆ అమ్మాయికి ఆశ్చర్యాన్ని కలిగించింది. నంబర్ రింగ్ కాగానే 'మాట్లాడండి!" అంటూ కాలితోనే ఆమెకు అందించాడు.

ఆమె అతని చర్యను ఆశ్చర్యంతో చూసింది.

మరుగుజ్జే కాకుండా రెండు చేతులు కూడా లేని ఆ వికలాంగుడు చేసే చర్యను విస్మయంగా చూసి ఫోను అందుకుంది. తర్వాత నెమ్మదిగా ఫోను మాట్లాడి బిల్లును చెల్లించడానికి ఇరవై రూపాయల కాగితాన్ని ఇచ్చింది. రణధావా కాలితో అందుకుని సిల్వర్ బాక్సులో పెట్టి రెండు రెండు రూపాయల నాణాలను కాలితో తీసి ఆమెకు అందించాడు.

"ఈ ఎస్.టి.డి. బూత్‌కు రావడం ఇదే మొదటిసారి. మీరు ఆదర్శంగా వున్నారు. ఈ స్థితిలో కూడా మీరు అన్ని కార్యక్రమాలు సజావుగా చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మీ పేరు?" ఆమె అడిగింది.

వయసులో ఉన్న అమ్మాయి నుంచి వచ్చిన ప్రశంస అతన్ని పులకితుడ్ని చేసింది. "నా పేరు రణధావా... మీ పేరు తెలుసుకోవచ్చా?" అడిగాడు.

"నవీందర్ కౌర్!" ఆ అమ్మాయి మృదువుగా చెప్పింది. సంగీత విద్వాంసుడు. గొప్ప సంగీతాన్ని విన్నట్లుగా ఫీలయ్యాడు.

ఆమె వెళ్ళిపోయింది.

ఆ తర్వాత చాలాసేపు ఒకలాంటి అలౌకిక ఆనందం నుంచి బైటికి రాలేకపోయాడు. తర్వాత పక్కనున్న టేపు రికార్డరును కాలితో ఆన్ చేశాడు. మృదుమధురమైన పంజాబ్ గీతాలు అందులో నుంచి జాలువారాయి.

బైట చల్లని గాలికితోడు చిరుజల్లు మొదలైంది.

* * *

జలంధర్‌లో అవతార్ రణధావా మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు. ఇంటిలో అందరూ సాధారణమైన ఎత్తులో ఉండగా ఇతను మాత్రం రెండు అడుగుల ఆరు అంగుళాలకు మించి ఎదగలేదు. పుట్టుకతోనే రెండు చేతులూ చచ్చుబడిపోయాయి. రెండు పుల్లల్లా వేలాడే చేతులు ఏ పనీ చేయలేవని డాక్టర్లు నిర్ధారించారు.

తల్లిదండ్రులు, బంధుమిత్రుల జాలి చూపులను అవతార్ రణధావా భరించలేకపోయాడు. చదువు ముందుకు సాగలేదు. తాను ఎవరికీ భారం కాకూడదని వికలాంగుల కోటాలో ఎస్.టి.డి. బూత్ ఏర్పాటు చేసుకున్నాడు. స్వంతంగా అంతో ఇంతో సంపాదిస్తూ ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకున్నాడు.

రెండు చేతులూ లేని లోపాన్ని కాళ్ళతో అధిగమించాడు.

చేతులతో చేసే పనులన్నీ కాళ్ళతో చేయడం నేర్చుకున్నాడు. అక్షరాలు రాసేటప్పుడు, భోజనం చేసేటప్పుడు కాలివేళ్ళు చేతి వేళ్ళంత సులభంగా పని చేయడం చూసే వాళ్ళను ఆశ్చర్యంలో ముంచెత్తేవి. చిన్నతనం నుంచి ఒంటరితనాన్నే ఎక్కువ కోరుకునే రణధావా తన ఆలోచనల్లో కూడా ఒంటరితనాన్ని పంచుకొనేవాడు.

ఎస్.టి.డి. బూత్‌లో ఒక రాత్రి నవీందర్ కౌర్ అనే యువతి కలిగించిన భావ సంచలనం అతడ్ని కొత్త మార్గంవైపు మళ్ళించింది. తనలో వైకల్యాన్ని చూసి తనంటే ఎవరనే ఆసక్తిని కలిగించుకుంది. ఎవరిలోనూ లేని కళ తనలో పెంపొందించుకుంటే ఎంతోమంది అభిమానాన్ని కూడా పొందవచ్చునని అనుకున్నాడు. అటువంటి ఏదైనా కళలో కృషి చేయాలని భావించాడు.

వికలాంగులకు శారీరకంగా ఒక విధమైన లోపం ఏర్పడితే దానిని పూడ్చడానికా అన్నట్లు మరో విధమైన సామర్థ్యం ఏర్పడుతుందన్న విశ్వాసం రణధావా విషయంలో పూర్తిగా నిజమైంది.

రణధావా కంఠం ఎంతో బాగుంటుంది.

స్పష్టంగా తీయగా దృఢంగా మాట్లాడే అతని మాటలు ఎనౌన్సర్ వృత్తికి పనికి వచ్చాయి. స్థానికంగా జలంధర్‌లో జరిగే వివిధ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా గుర్తింపబడ్డాడు. ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా శ్రోతల్ని ఆకర్షించుకుని ఆకర్షణీయంగా కార్యక్రమాన్ని రూపొందించడంలో రణధావాకు మంచిపేరు వచ్చింది.

జలంధర్‌లో పిల్లల శాస్త్రీయ నృత్య ప్రదర్శన.

ప్రారంభానికి ముందు మైకు వద్దకు వచ్చి కార్యక్రమం గొప్పతనం గూర్చి అందులో పాల్గొనబోయే నాట్య మయూరాల గూర్చి చక్కగా వివరించాడు. అతని ఎనౌన్సుమెంటును అందరూ ఎంతో ఆసక్తిగా విన్నారు.

తర్వాత ముందు సీట్లోకి వెళ్ళి ప్రేక్షకుల్లో కూర్చున్నాడు. కార్యక్రమానికి ముందు సంగీతం మొదలైంది. అప్పుడు నవీందర్ కౌర్ వచ్చి పలకరించింది.

"మీరు చక్కగా మాట్లాడుతున్నారు. మీ కంఠం ఎంతో బాగుంది. ఒకలాంటి క్లియర్‌నెస్, మార్దవం కలిపి అరుదుగా కొన్ని గొంతులకే సొంతమవుతాయి. మీ గొంతు ఆ విధంగానే ఉంది. మీరు ప్రయత్నిస్తే మంచి గాయకులవుతారు!" అంది.

తర్వాత డాన్సు ప్రోగ్రాం చూసి మధ్యలోనే వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిపోయినా కార్యక్రమం పూర్తయ్యేంతవరకూ ఉండిపోయాడు. స్టేజిపైన చిన్నారులు రకరకాల విన్యాసాలు చేస్తున్నా అతని మదిలో మాత్రం గాయకుడు కావాలన్న ఊహలు నాట్యం చేశాయి.

ఎస్.టి.డి. బూత్ నిర్వహిస్తూనే పాటలు పాడటం ప్రాక్టీసు చేశాడు. అతని కంఠంలో మార్దవం పాటల్లో ప్రతిఫలించేది. ఫలితంగా ఆ పాటలకు మంచి గుర్తింపు లభించింది. స్వంతంగా రాసుకుని

రూపొందించిన పాటలు లెక్కలేనన్ని తయారయ్యాయి.

తన వైకల్యం కనిపించకుండా ఎంతోమందిని ఆకర్షించాలన్న తపన గొప్ప గాయకుడిగా రూపుదిద్దుకొనేలా చేసింది. అతని పాటలు ఎంతోమందిని ఆకర్షించేవి. కొన్ని రికార్డింగు కంపెనీలను సంప్రదించి తానే రాసి పాడిన క్యాసెట్లను రికార్డు చేయించాడు. వాటికి మంచి ఆదరణ లభించింది.

అంతవరకూ ఉన్న పంజాబ్ గాయకుల పాటలకు భిన్నంగా ఉండటంతో ఆదరణ కూడా ఎక్కువైంది. అవతార్ రణధావా పాటల కేసెట్ల కోసం ఎంతో మంది ఎదురు చూసేవారు. కొత్త క్యాసెట్ ఎప్పుడు విడుదలవుతుందా అని ఆసక్తిగా అతడిని సంప్రదించేవారు. రణధావా గొంతుకు ఉన్న డిమాండును రికార్డింగ్ కంపెనీలు కూడా గుర్తించాయి. ఫలితంగా పేరూ, డబ్బూ అతని సొంతమయ్యాయి. చేతులూ కాళ్ళు సవ్యమైన రీతిలో లేని మొండెంలాంటి మనిషిగా అవమానాలకు, ఛీత్కారాలకు గురైన రణధావా తాను ఒక మనిషిగా సంఘంలో నిలదొక్కుకున్నాడు.

'బాహువా హుదియా' పేరుతో అతను విడుదల చేసిన క్యాసెట్ ఎంతోమంది విమర్శకుల ప్రశంసలు కూడా పొందింది. పంజాబు భాషలో 'చేతులే ఉంటే..' అనే అర్థం వచ్చే ఈ క్యాసెట్ తీవ్ర సంచలనం కలిగించింది. ఒక ఆత్మవిశ్వాస పరుడైన వికలాంగుడిగా, అంగవైకల్యం లేకుండా ఉంటే తాను ఏం సాధించి ఉండేవాడో ఊహించి రణధావా రాసి పాడిన గీతాలు అతనికి మంచి గుర్తింపు తెచ్చాయి. క్రమక్రమంగా అమెరికాలో కూడా అతని ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. విచిత్రమైన రూపం విశిష్ట ప్రతిభ అతనికి గాయకునిగా మంచిపేరును తీసుకువచ్చాయి.

తన కృషికి స్ఫూర్తిగా నిలిచిన నవీందర్ కౌర్ను అతను ఎప్పుడూ మరిచిపోలేదు. ప్రతి గుర్తింపుకు ఒకో మెట్టు ఎదుగుతున్న రణధావా ఆలోచనల నిండా కౌర్ ఎప్పుడూ నిండిపోయి ఉండేది.

అనుకోకుండా ఆలోచనల నుంచి అతని జీవితంలోకి కూడా ఆమె వసంతంలా ప్రవేశించింది.

* * *

అంచెలంచెలుగా ఎదిగిన రణధావాను వివాహం చేసుకోవాలని నవీందర్ కౌర్ ముందు తానే ప్రతిపాదించింది.

రణధావా తన చెవుల్ని తాను నమ్మలేకపోయాడు.

తనను ముందుకు నడిపించిన యువతి తన ఊహల్లో అందమైన రూపం. తనకు జీవితాంతం తోడు ఉంటానని ముందుకు వస్తే అవుననకుండా ఎలా ఉండగలడు?

ఆమెకంటే ఎత్తు తక్కువ ఉన్న వ్యక్తిని చేతులు పనిచేయని వికలాంగుడ్ని వివాహం చేసుకోవడానికి నవీందర్ కౌర్ కుటుంబీకులు ముందు ఒప్పుకోలేదు.

అతని వ్యక్తిత్వం, గొప్పతనం... మంచి హృదయం అతనిలో ఉన్న మానవతా విలువలు... సాధించాలని ఉన్న పట్టుదల వివరించి అందరినీ ఒప్పించింది. జలంధర్లో వారి వివాహం వైభవంగా జరిగింది. రణధావా ఆనంద పరవశుడయ్యాడు.

తన జీవితంలో ప్రవేశించిన జీవిత భాగస్వామిని చూసి పొంగిపోయాడు. అతని కళ్ళల్లో కృతజ్ఞత తొంగిచూసింది.

"నవీందర్! నువ్వెంతో ఆదర్శవాదివి. ఎస్.టి.డి. బూత్లో సాధారణంగా ఉన్న వ్యక్తికి గుర్తింపు తీసుకువచ్చావు. ఒంటరితనంతో బాధపడే నాకు తోడు నిలిచావు. నిన్ను నా జీవితానికి దేవుడు ప్రసాదించిన గొప్పవరంగా భావిస్తాను!" అన్నాడు. నవీందర్ కౌర్ చిన్నగా నవ్వింది.

తర్వాత - ''ఇతరులకన్నా మీరు ఎందులోనూ తీసిపోరు.. ఎవరిలోనూ లేని గొప్ప కళ మీలో ఉంది. దానిని బైటికి తీశారు. కృషి చేశారు. దానికి తగిన గుర్తింపు లభించింది... అంతే!" అంది.

''అయినా నాలాంటి వికలాంగుడ్ని వివాహం చేసుకోవడం చాలా సాహసం... సమాజంలో ఎంతోమందికి సమాధానం చెప్పుకోవాలి. కొన్ని అవహేళనలు ఎదుర్కోవలసి ఉంటుంది.." అన్నాడు.

కౌర్ ఏమి మాట్లాడలేదు.

ఆమె కళ్ళల్లో నీళ్ళు కదలాడాయి.

"ప్రపంచం అంతా ఎదురు తిరిగినా ఎన్ని అవహేళనలు ఎదురైనా అన్నీ తట్టుకుని సమర్థుడివని నిరూపించుకోగలిగిన నిజమైన యోధుడివి రణధావా... ఎత్తు తక్కువ నీ శరీరానికే... వ్యక్తిత్వంలో మాత్రం హిమాలయ శిఖరాలకు మించిన ఎత్తుకు ఎదిగిపోయావు...!" అంది. అవతార్ రణధావా తన భార్య నవీందర్ కౌర్ మాటలకు పులకించిపోయాడు. ★

బాబాయ్.. నీకు పెళ్లి సూపులంట..!

(9వ పేజీ తరువాయి)

గాదినం నేను మల్లి, వాళ్ల నాన్న , అమ్మ, వాళ్ల అక్క కల్సి అమ్మాయి వాళ్ల ఇంటికి బోయినం. పోంగనే నీల్లిచ్చిండ్రు. తాగినం . తర్వాత మంచిగా మిచ్చర్ బెట్టిండ్రు. మల్లిగాడు జర తిండిబోతోడు. మిచ్చర్ జూడంగనే ప్లేటందుకుని పర్రపర్ర తినబట్టిండు. ఆల్ల అక్క ఆని దిక్కు కోపంగా జూసింది. గప్పుడు ప్లేటు కింద పెట్టిండు. నేనూ జరంత తిని నీల్లుతాగినం. అమ్మాయితో చాయి ఇప్పించిండ్రు. చాయిదాగి కూసున్నరు. "అబ్బాయి ఏం జేస్తుంటడు" అని అమ్మాయి వాళ్ల అన్న అడిగిండు. "ప్రయివేటు కంపెనీల జాబ్ జేస్తుండు" అన్నడు . "జీతం ఎంతొస్తది?" అన్నడు అమ్మాయి వాళ్ల నాన్న. "పదిహేను వందలు ఇస్తున్నరు" అన్నడు మల్లీవాల్లనాన్న. "మీకు నల్లా కనెక్షన్ ఉందా?" అన్నది అమ్మాయివాళ్ల అమ్మ. "లేదు" అంది మల్లీవాల్లమ్మ. "ఇంట్లో బోరు ఉందా?" అంది మల్లీ. "లేదు" అంది మల్లీ వాళ్ల అక్క. "మీ ఇంట్ల ఎన్ని బిందెలు ఉన్నయ్" అన్నది అమ్మాయి వాళ్ల చిన్నమ్మ. "పది బిందెలు ఉన్నయ్" అన్నది మల్లీ వాళ్ల అమ్మ. "పది బిందెలేనా" అన్నడు అమ్మాయి వాళ్ల నాన్న. అమ్మాయి వాళ్ల నాన్న, అమ్మ, ఆల్లతరుపు పెద్దమనిషి ఇంట్లెకు బోయి ఏదో మాట్లాడుకుని అచ్చిండ్రు. "మల్లీ కబురు చేస్తం అన్నర్యు" అన్నరు. దాంతో ఇంటికి తిర్గి అచ్చినం.

* * *

బుచ్చయ్య నాతో బాటే పనిచేస్తుండు. మంచి దోస్తు. ఇద్దరం మాట్లాడుకుంటుంటే దగ్గర్లో ఉన్నోల్లు చెవులు మూసుకోవాల్సిందే. బుచ్చి వాళ్ల ఇంటి దగ్గరనుండి "అయితారం పెళ్లి చూపులు చూడాల ఇంటికి రా" అని ఫోన్ అచ్చింది. "ఒరే నువ్వు కూడా రారా నాకొక్కడికి సిగ్గయితది" అని అన్నడు బుచ్చిగాడు. నేను ఆడు కల్సి ఆల్ల వూరు బోయినం. వాళ్ల నాన్న, అక్క వాళ్ల పిన్ని , చెల్లె నేను కల్సి అమ్మాయి వాళ్ల వూరుబోయినం. ఆల్ల ఇంటికి పోంగనే చెంబుతో నీల్లిచ్చిండ్రు. కాల్లుకడుక్కుని ఇంట్లెకుబోయినం. కూసున్న కొద్ది సేపటికి తాగనీకె నీల్లు ఇచ్చిండ్రు. నీల్లు తాగినం. ఆమాటా ఈమాట మాట్లాడుతుండగనే అమ్మాయి చాయి తీస్కొచ్చింది. చాయి యిచ్చి మాకు ఎదురుగా సాపమీద కూసుంది. అమ్మాయి పక్కన నలుగురైదుగురు ఆంటీలు గూసున్నరు. అమ్మాయిని చూడాలంటే ఆమె పక్కనున్నోల్లు వీడ్నే సూస్తున్నరు. వీడు అమ్మాయిని డైరెక్టుగా చూడలేక ఆంటీల దిక్కు చూడబట్టిండు. టీ తాగినంత సేపు గూసొని తర్వాత అమ్మాయి ఇంట్లెకు బోయింది. "అమ్మాయి ఏం చదువుకుంది" అంది బుచ్చిగాడోల్ల పిన్ని. "డిగ్రీ సదివి మానేసింది" అని వాళ్ల అమ్మ చెప్పింది. " ఏం ఇంట్రు సదివియ్యరా" అంది బుచ్చిగాడోల్ల అక్క అమాయకంగా. ఈమెకు సద్వురాదు. కాని అప్పుడప్పుడు ఇన్న పదం ఇదొకటి గుర్తుకు వచ్చి గట్ల అనేసింది. "ఇంటర్ సద్విన తర్వాతేగా డిగ్రీ సద్వేది" అన్నడు అమ్మాయి వాళ్ల నాన్న. "ఊరికే జోక్గా అడిగిందిలే" అని కవర్ చేయాల్సి వచ్చింది. "అబ్బాయి యేం సద్విండు" అని అమ్మాయివాళ్ల మామ అడిగిండు. "పీజీ చేసిన" అన్నడు బుచ్చిగాడు. "గిప్పుడేం చేస్తున్నవ్" అన్నడు మల్లీ. "సబ్ఎడిటర్గా పనిచేస్తున్న" అన్నడు. "జీతం ఎంత వస్తది" అన్నడు. ''రెండువేల ఐదొందలు వస్తాయి'' అన్నడు. "గవర్నమెంట్దా" అన్నడు. "కాదు, ప్రైవేటుదే" అన్నడు బుచ్చిగాడు. అమ్మాయివాళ్ల చిన్నమ్మ అప్పుడే లోపనుండి బయటకు అచ్చి "అబ్బాయి యేం జేస్తడంట" అంది. "పేపర్ ఆఫీస్ల పనిచేస్తాడంట" అంది అమ్మాయివాళ్ల అమ్మ. "ఏం జేస్తడు పొద్దున్నే ఇంటింటికి తిరిగి పేపర్ ఏస్తాడంటనా?" అంది ఆమె. "కాదమ్మా సబ్ఎడిటర్" అని నేను కలగజేసుకుని చెప్పినా. కాని వాల్లకు అర్థం కాలేదు. అమ్మాయి వాల్ల నాన్న, వాల్ల మామ, వాళ్ల అమ్మ ఇంట్లెకు బోయిండ్రు. ఏదో మాట్లాడుకుండ్రు. ఇంట్లెనుండి బయటకు వచ్చి " వాల్ల మేనమామతో మాట్లాడి మళ్లీ కబురు చేస్తాంలే" అని అన్నరు.

* * *

ఈ మూడు పెళ్లిచూపుల విషయంలోనూ మళ్లీ కబురు అనేది రాలేదు. ఎందుకు కబురు చేయలేదో విచారిస్తే... మొదట చూసిన వాళ్ల వూళ్లో ఎవ్వరూ 10వ తరగతి దాటి చదివిన వాల్లులేరు. పదవ తరగతి కాగానే ఐటిఐ చేసి వూరి పక్కనే ఉన్న ఫ్యాక్టరీలో ఉద్యోగాలు చేస్తున్నరు. అందుకని వాళ్లకు ఐఎఎస్, ఐపిఎస్ చేసిండని చెప్పినా అదనపు క్వాలిఫికేషన్గా ఐటిఐ అడుగుతారని తెల్సింది. ఇక రెండో పెళ్లిచూపుల విషయంలో ఆ ఊళ్లో ఎవరికి ఎన్ని పొలాలు ఉన్నాయి. ఎన్ని లక్షల డబ్బు ఉంది. ఎన్ని ఇళ్లు ఉన్నాయి అనే విషయం ఎవరూ పట్టించుకోరు. మల్లీవాళ్ల ఊళ్లో ప్రధానంగా నీటి సమస్య ఉంది. ఎవరికి ఎక్కువ బిందెలు వుంటే వాళ్లే గ్రేట్. ఎందుకంటే అక్కడ నీటి సమస్య అంత తీవ్రంగా ఉంది. నీళ్లు వచ్చినప్పుడే స్టోర్ చేసుకోవాలి. అవి ఎవ్వల్లు ఎక్కువ స్టోర్ చేసుకోగలిగే సామర్థ్యం ఉంటే వాళ్లకే ఆవూళ్లో పిల్లను ఇస్తారు. ఇక మూడో పెళ్లి చూపుల విషయంలో అబ్బాయి చేసే ఉద్యోగం ఏంటో దాని గురించి ఆల్లకు తెల్వదు. ఆ రంగంలో పరిచయం ఉన్న వాళ్లకే తప్ప ఎవరికీ అర్థం కాదు. సబ్ఎడిటర్ అంటే పాతపేపర్లు కొని అమ్మే వాళ్లు పెట్టుకున్న ముద్దుపేరనుకున్నరు.

గిట్లాంటి విచిత్రమైన మనస్తత్వాలు, పరిస్థితులు చూసిన నాకు పెళ్లిచూపులు అంటే జరంత భయమేసింది. ఇక నా పరిస్థితి ఎట్లుంటదో అనే ఫీలింగ్ తోనే పెళ్లి చూపులకు పోయేందుకు బ్యాగు సర్దినా. ★

చాల్లే ఊరుకోండి!

లక్ష్మి

మొన్నామధ్య-
అష్టావధానం జరుగుతుంటే వెళ్లేను!
అవధాని కడు సమర్థుడు. పదిమందీ
మెచ్చుకునే విధంగా తన పాండిత్యాన్ని
ప్రదర్శించేడు!

"అష్టావధాన విద్య ఆషామాషీ కాదని యిప్పుడర్థమైంది ఆంటీ" అన్నది నా పక్కన కూచున్న పరిమళ!

పరిమళ వయస్సు చిన్నది!

స్థానిక కళాశాలలో చదువుకుంటున్నది!

ఆడపిల్ల జీవితం తాలూకు అద్భుతమైన అష్టావధాన ప్రక్రియ ఆ పిల్లకు ఇప్పుడేం తెలుస్తుంది?

చెప్పినా అర్థం కాదు గదా!

పెళ్ళి సంసార ఘట్టంలో అడుగు పెట్టి పిల్లలు పుట్టిం తర్వాతగాని అసలు సిసలు అవధానం అనగా అర్థమేమిటో ఎవ్వరూ చెప్పకుండానే అనుభవం ద్వారా తెలుసుకుంటుంది!

అధిక సంఖ్యలో మగవాళ్ళు మాత్రమే అవధానాలు చేస్తున్నారు. ఆ రంగంలో ఆడవాళ్ళ సంఖ్య అంతంత మాత్రంగానే వుంటోంది. అంటే ఏమిటర్థం? అవధానాలకు ఆడవాళ్ళు అనర్హులనేగా?

ఇది నా అభిప్రాయం కానేకాదు!

పరిమళే ఆ ప్రశ్న అడిగింది!

సమాధానం ఏ బాణీలో చెబితే అనువుగా వుంటుందో తోచక ఊరుకున్నాను!

"నవ్వుతారేంటి ఆంటీ" అన్నది పరిమళ!

"నవ్వక ఏం చేయను? నువ్వు అడిగింది ఆర్డినరీ ప్రశ్నకాదు గదా? నీ ప్రశ్నకు నేను సమాధానం చెబితే నీకు నచ్చకపోవచ్చు. అంచేత - కాలమే నీ ప్రశ్నకు సరైన సమాదానం చెబుతుం"దన్నాను!

"అబ్బ! కవిత్వం మాటాడకండి ఆంటీ! అవధానాలకు ఆడవాళ్ళు అనర్హులా?" అని రెట్టించి అడిగింది పరిమళ!

'ఎంతమాత్రం కాదు! ఇంతకంటే మహత్తరమైన అవధానాలు చేయగల సత్తా ఆడవాళ్ళకే వుంది! వుంటుంది! మగవాళ్ళు ఇల్లాంటి వేదికల మీదే అవధానాలు చేస్తుంటారు. ఆడవాళ్ళకు వాళ్ళ జీవితమే పెద్దవేదిక. ఆ వేదిక మీద వాళ్ళు అనేకానేక సందర్భాల్లో అవధానాలు అద్భుతంగా చేస్తుంటారు. ఆ మాటకొస్తే అవధానం చేయడం ఆడవాళ్ళ జన్మహక్కు! అవధానాల్లోనే వాళ్ళు బతుకుతుంటారు!" అన్నాను.

బేలగా నా వేపు చూసింది పరిమళ!

"నీ పెళ్ళయ్యేక ఇంతకంటే రసవత్తరమైన అవధానాలనేకం ఇంతకంటే రమ్యంగా నువ్వు చేయాల్సి వుంటుంది. చేస్తావు కూడా!" అన్నాను.

ఏమనుకుందో పిచ్చిపిల్ల...

మరో ప్రశ్న అడక్కుండా వెళ్ళిపోయింది!

పరిమళకు చెప్పాలనుకున్న నాలుగు మాటలూ మీకు చెప్పడం తప్పుకాదేమో.

నిజానికి అవధానంలో ఆడవాళ్ళనే చెప్పుకోవాలి. ఒక చిన్న సందర్భం మనవి చేస్తాను!

వంటగది...

అక్కడ పోపు కార్యక్రమంలో ఆవిడ బిజీగా వుంటుంది. ఇంటోవాళ్ళందరి సమస్యలూ అక్కడ నిలబడే వింటుంది. అందరికీ అక్కడ్నించే సమాధానం చెబుతుంది!

"అమ్మడూ.. కాశీ చెంబు కనిపించడం లేదమ్మా!" అంటుంది అత్తగారు.

సరిగ్గా అప్పుడే -

"తొమ్మిది పధ్నాలుగు లెంతమ్మా?" అడుగుతాడు కన్నా.

"అమ్మాయ్... నేను గుంటూరు ఎప్పుడు వెళ్ళేను!" అని హాల్లోంచి మామగారు దీర్ఘాలు తీస్తుంటారు.

"అల్లాఉద్దీన్ బొమ్మల పుస్తకం అన్న ఎక్కడో దాచేసేదమ్మా" ఫిర్యాదు చేస్తాడు చిన్నా.

"మనం ఏ సినీమాకి వెళ్ళినప్పుడు నా పర్సుపోయిందో నీకు గుర్తుందా?" అని అడుగుతాడు శ్రీవారు.

వరస క్రమం తప్పకుండా -

సమస్తమైన వారి ప్రశ్నలకూ -

సమాధానాలు వంటగది నుంచే ఆవిడ చెబుతుంది!

అని ఇట్లా వుంటాయి...

"కాశీ చెంబు మల్లె పందిరికిందే పెట్టేరత్తయ్యా! తొమ్మిది పధ్నాలుగులు నూటిరవై ఆరు కన్నా! జూన్ ఇరవైన గుంటూరు వెళ్ళేరు మావగారూ! అల్లా ఉద్దీన్ బొమ్మల పుస్తకం నాన్నగారి ఆఫీసు ఫైలు కింద ఉంటుందిరా చిన్నా! మీ పర్సు పోయింది మనం సినీమాకి వెళ్ళినప్పుడు కాదు. మీరు మాత్రమే వెళ్లిన సినీమా! ఆ దిక్కుమాలిన సినీమా పేరు - చాల్లే ఊరుకోండి!"

ఇక చాలనుకుంటాను! ★

రైతుల మానసిక వైద్యం

రుక్మిణి

"అరె బామ్మర్దీ సోమయ్యా.. రాత్రిపూట కిటికీలు బాదుతూ గోల చేస్తున్నదెవరో కనిపెట్టావా..?" పచ్చబాబు ప్రశ్నకు సోమయ్య హడలిపోయాడు – 'అదేంటిబావా... ఇంటిచుట్టూ బహుత్ బందోబస్తు పోలీసును ఏర్పాటు చేసినా... డి.ఐ.జి మన ఇంటి చుట్టూ పహారా కాస్తుండగా...

"అరె... కిటికి తలుపుల సందుల్లో నుండి లోపలికి పాదరసంలా వస్తున్న శాల్తీలను కనిపెట్టాలిరా...

పచ్చబాబు గర్జనలకు ఆయనగారి భార్య హడలిపోయి లేచి మంచం మీద కూర్చుంది. సోమయ్య నింపాదిగా స్టూలు మీదెక్కి వివరణలు అడుగుతున్నాడు.

"బావా... అంత చిన్న సందుల్లో నుండి లోపలికి వస్తున్న వాళ్ళు ఎవరు కావచ్చు!"

"అరె... అవి దెయ్యాలురా... పో... పోయి ముందు వాటి గురించి ఎంక్వయిరీ చేయమంటే నా వెంట తగులుకున్నావేందిరా... పచ్చబాబు చీదర బాదరగా అరిచాడు.

"ఓహో... బావా ఇవాళ రాత్రి నేను కాపలా కాస్తాను... కంటి మీద కునుకు తీస్తే ఒట్టు! చూస్కో...!" సోమయ్య హామీ ఇచ్చాడు.

* * *

రాత్రి –

పచ్చబాబుకు పడకమీద ధ్యాసలేదు – కిటికీ రెక్కలవంకా... తలుపు సందుల గుండా గుడ్లప్పగించి నిక్కి చూస్తున్నాడు. వాయువులా ఒక వ్యక్తి లోపలకు నెమ్మదిగా, జారుతూ ప్రవేశించాడు – బాబుగారు హడలిపోయి పెనుకేకలు పెట్టాడు.

"సోమయ్యా.. అరె.. ఎక్కడ కాపలా కాస్తున్నావురా.." ఈ కేకల మధ్య కిటికీ సందుల్లో నుండి పైన వెంటిలేటర్ల నుండి మరికొన్ని శాల్తీలు 'వాయుదూతల్లా' తేలుకుంటూ గుంపులుగా గదిలోకి చేరి మంచం చుట్టూ నిలబడి నవ్వుతున్నాయి.

1వ దూత : బాబుగారు నేను రైతును.. తమరి దయవల్ల అప్పులు, వడ్డీల పాలై ఊర్లో ఇజ్జత్ లేకుండా పోయి ఇట్లా మెడకు వురి తగిలించుకున్న రైతును.

2వ దూత : అయ్యా బాబుగారూ... తుంపర సేద్యం.. బిందు సేద్యం... ఇంకుడు గుంతలని మాకొంపని పూరాగా ముంచితిరి – మార్కెట్లను కూడా ప్రైవేటు వాడికి అమ్మజూపితే కొద్దోగొప్పో మేం పండించిన మిర్చి – పత్తి ఎవడు కొనాలె.."

బాబుగారు హడలిపోయి గుడ్లు మిటకరించాడు. సోమయ్య తలుపు తెరుచుకుని లోనికి వచ్చి హడలిపోయాడు. 'బావా... బాబుబావా... చూస్తివా... సేద్యానికి – తాగడానికి నీరు అందించమంటే ప్రపంచ బ్యాంకూ – మీడియా – వీడియో కాన్ఫరెన్సులని ఆదర బాదర వూదర పెడితివి – ఇన్ని వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పాపం నిన్ను చుట్టుకుంది బావా..." అని ఏడుపు లంకించుకున్నాడు.

"అరె – వీళ్ళ సంగతి చూడరా అంటే నువ్వు కూడా వాళ్ళతోని 'మిలాఖత్' అయితావురా! అయినా అసలు రైతులు చావడం ఎందుకురా? ప్రపంచ బ్యాంకు నుండీ... ఇతర చోట్ల నుండీ నేను 50 వేల కోట్లు అప్పులు తేలేదా? వడ్డీలు కట్టడం లేదా? మరి నేను ఆత్మహత్య చేసుకున్నానా... అసలు వీళ్ళందరికీ 'మానసిక వైద్యం' చేయించడానికీ, ధైర్యంగా నాకు సపోర్టుగా వుండడానికీ అమెరికా, బ్రిటన్‌ల నుండి 'మానసిక వైద్యులను' పిలిపించమన్నాను గదా ఏరీ... డాక్టర్లు ఎక్కడ?" బాబుగారు రొప్పుతున్నాడు !

బాబుగారి భార్యగారు పాదరసంలా లోనికి జొరబడ్డ రైతుల ఆత్మలన్నిటికీ ఒక దండం పెట్టి కడు వినయంగా "మావారు చేసిన తప్పులకు నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను – చచ్చిన పామును చితకపొడవడం వల్ల ఏం లాభం? ఆయనగార్ని చితకపొడవడానికి నేనున్నానుగదా" అట్లా అనడంతో రైతుల ఆత్మలన్నీ మాయమయ్యాయి. సోమయ్య ఎపుడో మాయమయ్యాడు.

"ఏంటయ్యా... సిగ్గులేకుండా రైతులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా 'మానసిక వైద్యం' అంటావు. అసలు మానసిక వైద్యం నీక్కావాలి – అది నేను చేస్తాను" అని తల మీద బలంగా ఒక మొట్టికాయ వేసింది.

బాబుగారు మగతలోకి జారుకుని మంచం మీద నుండి దబ్బున కిందపడ్డాడు. ★



ముక్కుకు సంబంధించిన వ్యాధులు

డా॥ కె.నారాయణన్

ముక్కు ఒక్క వాసనలు పసిగట్టడానికే పనికి వస్తుందని అనుకుంటాం. కానీ అది ఎంతో ముఖ్యమైన జ్ఞానేంద్రియం. ప్రాణాధారమైన గాలి ఊపిరితిత్తులకు ముక్కు ద్వారానే చేరుతుంది. ముక్కు మన ఆహారం రుచిని పెంచుతుంది. మాటల ధ్వనిని పెంచుతుంది. ముక్కుతో మాట్లాడే వారిని గమనిస్తే ఈ విషయం యొక్క ప్రాముఖ్యత అర్థమవుతుంది.

వాసన యొక్క తీవ్రత, ఆ వాసనలను కలిగించే పదార్థపు అణువుల సాంద్రతను బట్టి మారుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్నప్పుడే ఈ అణువులు కూడా ఎక్కువగా ముక్కులోకి ప్రవేశిస్తాయి. అందుకే ఆహార పదార్థాలు చల్లవిగా ఉన్నప్పటికన్నా వేడిగా ఉన్నప్పుడే ఎక్కువ ఘుమ ఘుమలాడుతాయి. దానివల్ల వేడి పదార్థాల రుచి కూడా బాగున్నట్లనిపిస్తుంది.

వస్తున్న వాసన మంచిది కానీ, చెడుదికానీ కొంతకాలం తరువాత ఘ్రాణేంద్రియం వాటిని గుర్తించడం మానేస్తుంది. సంతృప్తి చెందిన తరువాత రుచికరమైన ఆహారం కూడా ఆకర్షించనట్లు, మనం పూసుకున్న అత్తరులు కొంతకాలం తరువాత మనకే సువాసనలందజేయవు. పక్కవారికి మాత్రం ఆ వాసన చాలా సేపు దాకా వస్తుంటుంది. అంటే అలవాటు పడిన వాసనను ముక్కు గుర్తించడం మానుతుందన్నమాట.

కొన్ని ప్రదేశాలలో భరించరాని వాసనగా ఉంటుంది. ఉదాహరణకు రసాయన పరిశోధనాశాలలు, తోళ్ళ పరిశ్రమలు, రబ్బరు పరిశ్రమలు మొదలైనవి. అక్కడకు కొత్తగా వచ్చిన వారు ఆ వాసనలను భరించలేకపోతారు. అక్కడే పని చేసే వారు కూడా ముందు కొంచెం బాధపడినా, ఆ తరువాత ఏమీ లేనట్లే పని చేసుకోగలుగుతారు. ఇందువలన వారి ముక్కులకు వాసనలను గుర్తించే శక్తి తగ్గిపోయిందనుకొనడానికి వీలులేదు. అలవాటు పడిన ఆ ఒకటి రెండు వాసనలను తప్ప మిగతా సూక్ష్మమైన వాసనలను కూడా వారు సులభంగా పసిగట్టగలుగుతారు.

జీవానికి ఆధారమైన గాలి మనకు ముక్కుద్వారా లభిస్తుంది. బహుళా అందుకే మన శరీరంలోకెల్లా పరిశుభ్రమైన భాగం ముక్కే! అటువంటి ముక్కుకు కూడా కారడం, దిబ్బవంటి సమస్యలు తప్పవు. వాతావరణంలోని కాలుష్యం వలన ముందుగా ప్రభావితమయ్యే భాగం ముక్కు. దుమ్ము, పొగ వంటి వాటిని ముక్కు ఏ మాత్రం తట్టుకోలేదు. ఇవన్నీ ముక్కులోని సున్నితమైన భాగాలను ప్రభావితం చేసి 'ఎలర్జీ'ని కలిగిస్తాయి.

ముక్కుకు వచ్చే కొన్ని ఆరోగ్య సమస్యల వివరాలు చూద్దాం.

నాసావిభాజకం లోపాలు :

ముక్కు రంధ్రాన్ని రెండుగా విభజించే గోడను నాసా విభాజకం అంటారు. కొన్నిసార్లు ఒక పక్కకు వంగిపోతుంది. సాధారణంగా దీనివల్ల ఎటువంటి అసౌకర్యం కలగకపోవచ్చు. వంపు మరీ ఎక్కువైతే ముక్కు మూసుకుపోతుంది. ఇలా జరిగినప్పుడు కేవలం ఒకే రంధ్రం గానీ, కొన్నిసార్లు రెండు రంధ్రాలుగాని మూసుకుపోవచ్చు. ముక్కులోని ఎముకలకు, మృదులాస్థికలకు గాయం తగిలినప్పుడు ఇలా జరుగుతుంది. గాయం మృదులాస్థికకు సంబంధించినదైతే ఆ వంగినచోటే మానిపోయి అలాగే ఉండిపోతుంది. నాసా విభాజనం సరిగా పెరగకపోయినా వంగుతుంది. ఇలా వంగడం వలన తీవ్రమైన లక్షణాలుంటే శస్త్రచికిత్స ద్వారా విభాజకాన్ని సరిచేస్తారు.



ఎపిటాక్సిస్ (రక్తస్రావం) :

ముక్కులో నుండి రక్తం పడడం ప్రత్యేకంగా ఒక వ్యాధి కాదు. ఎన్నో ఇతర వ్యాధులకు ఈ లక్షణం ఉండవచ్చు. జలుబు వలన, ముక్కును శుభ్రపరిచే ఉద్దేశంతో ఎక్కువగా కెలికినపుడు, తీవ్రంగా తుమ్మినపుడు ముక్కులో, తలలో గాయాలు వచ్చినపుడు రక్తం కారుతుంది. వాతావరణ పీడనంలో మార్పులు వచ్చినా ముక్కు గుండా రక్తం పడుతుంది. ఈ లక్షణానికి ఇంతకన్నా తీవ్రమైన కారణాలు కూడా వున్నాయి. తీవ్రమైన రక్తపుపోటు, కంఠసర్పి ముక్కులోకి వ్యాపించడం, పాలిప్‌కు సూక్ష్మజీవులు సోకడం, సైనుసైటిస్, గుండె, కాలేయాలకు సంబంధించిన వ్యాధులు, రక్తపు క్యాన్సర్ మొదలైనవి ఇందుకు ఉదాహరణలు. అయితే ముక్కు నుండి రక్తం పడగానే ఈ వ్యాధులన్నీ వున్నాయని అనుమాన పడడం అవసరం. నిజానికి ఈ లక్షణం ఏదయినా తీవ్రమైన వ్యాధికి సంబంధించినదైతే, దాని ఇతర లక్షణాలు అంతకు చాలా ముందే కనిపిస్తాయి. వ్యాధి గురించి అప్పటికే తెలిసి ఉంటుంది.

ముక్కులోని సూక్ష్మ చర్మానికి రక్తప్రసరణ చాలా దట్టంగా జరుగుతుంది. అటువంటి ప్రాంతాలలో స్వల్ప గాయం వలన కూడా రక్తం కారుతుంది. అందువలన ఈ లక్షణానికి తీవ్రమైన కారణాలు అవసరం లేదు.

చికిత్స : ఒక కుర్చీలో నిటారుగా కూర్చుని తలను కొంచెం ముందుకు వాల్చాలి. పదిహేను నిముషాల పాటు ముక్కును గట్టిగా పట్టి ఉంచాలి. నోటిలోకి వచ్చిన రక్తాన్ని మింగవచ్చు. లేదా వుమ్మి వేయవచ్చు. నోటితోనే శ్వాస పీల్చాలి. పదిహేను నిమిషాల తరువాత ముక్కును వదిలి చూడాలి. రక్తస్రావం తగ్గకపోతే మరొకసారి ఇదే క్రమాన్ని పాటించాలి. స్రావం తగ్గిన

తరువాత ఒకటి రెండు గంటలు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలి. ఈ చికిత్సా విధానం పని చేయకపోతే మాత్రం వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవలసి ఉంటుంది. తగ్గకుండా తరచుగా ముక్కులోనుండి రక్తం పడుతుంటే లోపలి చర్మాన్ని వేడి లేదా విద్యుత్తు ద్వారా కాల్చి చికిత్స చేస్తారు. దీన్ని కాటలైజింగ్ అంటారు.

ముక్కులో పాలిప్ :

ముక్కులో ద్రాక్షపండ్లలాగా చిన్న చిన్న సంచీలాంటి పెరుగుదలలు కనిపిస్తాయి. ఇవి ముక్కు రంధ్రాలకు రెండు వైపులా ఉంటాయి. ఇవి క్యాన్సర్ లాంటివి కాదు. కాని ముక్కు మార్గానికి అడ్డం పడి శ్వాస, వాసన, రుచులకు ప్రతిబంధకాలవుతాయి. ఇవి బాగా పెరిగితే సైనుసైటిస్, తలనొప్పి, ముక్కు కారుట, దురదవంటి వాటికి దారితీస్తాయి. వీటి పెరుగుదలకు ఎలర్జీ ముఖ్య కారణం. మామూలుగా ఇవి వాటంతటవే తగ్గిపోతాయి. చాలాసార్లు శస్త్రచికిత్స చేయవలసి వస్తుంది. వీటికి మూలమైన కారణం తెలుసుకోకుండా, చికిత్స చేస్తే అవి తిరిగి పెరుగుతుంటాయి.

సైనుసైటిస్ :

ముక్కు లోపల సరణులు అనే ఎనిమిది రంధ్రాలు ఉంటాయని ఇంతకు ముందే చెప్పుకున్నాము. వీటి గోడలలోని మృదువైన చర్మం (శ్లేష్మకం లేదా మ్యూకస్ పొర)లో సూక్ష్మజీవులు చేరి మార్పులు వస్తాయి. అందువలన కలిగే లక్షణాలను సైనుసైటిస్ అంటారు. జలుబు, ఇన్ఫ్లుయెంజా, తట్టు, కోరింత దగ్గు, మురికినీటిలో స్నానం, వంటి వ్యాధులు మొదలైన వాటివలన సూక్ష్మజీవులు సరణులలోకి ప్రవేశించవచ్చు. వీటివలన తల బరువెక్కడం, తలనొప్పి వస్తాయి. చెక్కిళ్ళ లోపల నొప్పిగా వుండి వంగినపుడు, పడుకున్నప్పుడు అధికమవుతూ ఉంటుంది. తుమ్ములు, దగ్గు, ముక్కువెంట చీమిడి, అందులో రక్తం, వాసన, రుచి తెలియకపోవటం, స్వల్పంగా జ్వరం, కళ్ళవెంట నీరు, ముఖం ఎరుపెక్కి - ఉబ్బసం, ఇవన్నీ సైనుసైటిస్ లక్షణాలు.

చికిత్స : నొప్పి తగ్గడానికి అనాల్జెసిక్ మాత్రలు, పుదీనా వంటి వాటితో ఆవిరి పట్టడం దిబ్బడను వదిలించడానికి చుక్కల రూపంలో, మాత్ర రూపంలో ఔషధాలు, ఆంటిబయోటిక్స్ మొదలైనవి. పరిస్థితి తీవ్రంగా వున్నప్పుడు లక్షణాలను తగ్గించి ఉపశమనాన్ని





కలుగజేయడానికి ఈ పద్ధతులను వాడాలి. అయితే, వీటిని చాలాకాలం పాటు వాడకూడదు. ముఖ్యంగా ముక్కులో వేసే చుక్కలు, స్ప్రేలు వీలైనంత తక్కువగా వాడుకోవాలి. పరిస్థితి మరీ

ఈ వ్యాధికి సరైన చికిత్స కనుగొనబడలేదు. వాసనలు తగ్గించడానికి మాత్రం కొన్ని మార్గాలున్నాయి. అవి :

1) 25% గ్లూకోజ్ ద్రావణాన్ని గ్లిజరిన్‌తో కలిపి ముక్కులో పూయాలి.
2) 10% స్టిల్ బెస్టరాల్ నూనెలో కలిపి ముక్కులో పూయడం వలన ఎక్కువ స్రావకాలు తయారవుతాయి. తేమగా ఉంటుంది.
3) ఉప్పు కలిపిన వెచ్చని నీటితో తరచు ముక్కును శుభ్రపరచుకోవాలి. ఇందుకోసం హిగ్గిన్‌సన్ సిరంజిని వాడడం మంచిది.
4) విటమిన్ ఎ, ఐరన్ మాత్రలు తీసుకోవాలి.

తీవ్రంగా ఉన్నప్పుడు సరణులలో రంధ్రం చేసి శుభ్రపరచడం వలన త్వరితంగా ఉపశమనం కలుగుతుంది. మత్తుమందు ఇచ్చి ముక్కులో సూదితో పొడిచి ఈ రంధ్రం చేస్తారు.

జలువు వచ్చినపుడు ముక్కును అదేపనిగా చీదకూడదు. సిగరెట్టు పొగ, ఇతర ఘాటులను సోకకుండా చూడాలి. అపరిశుభ్రమైన నీటిలో స్నానం చేయకూడదు. ఇలా చేయడం వలన సైనుసైటిస్‌ను నివారించవచ్చు.

రైనైటిస్ :

దీన్ని కొరైజా అని కూడా అంటారు. ముక్కులోపలి చర్మానికి వచ్చే మార్పుల వలన రైనైటిస్ వస్తుంది. ఇందుకు కారణం దుమ్ము, ఇతర ఎలర్జీ కారకాలు, రైనైటిస్‌తో బాటు జ్వరం కూడా కాస్తే 'హే ఫీవర్' అంటారు. దీని లక్షణాలు జలుబును పోలి ఉంటాయి. ముక్కులోపల చుట్టు మంట, దురద, అదే పనిగా తుమ్ములు, ముక్కు కారడం, తల భారం, నొప్పి, ముక్కు దిబ్బడ, వాసనలు తెలియకపోవడం మొదలైన ఈ లక్షణాలకు మామూలుగా వాడే మందులనే తీసుకుంటే తగ్గుతాయి. ఇతర సూక్ష్మజీవులు సోకినట్లు అనుమానం వున్నప్పుడు ఆంటీబయోటిక్స్ కూడా తీసుకోవాలి.

ఓజీనా :

ఇది రైనైటిస్‌లో ఒక రకం మాత్రమే. ముక్కులోని శ్లేషక కవచంలో మార్పులు రావడం వలన, అందులో నుండి దుర్వాసన వస్తుంది. ఇది పురుషుల కన్నా స్త్రీలలో ఎక్కువగా వస్తుంది. వంశపారంపర్యమైనది కూడా. అయితే దీనియొక్క అసలైన కారణం తెలియదు. హార్మోనులు సరిగా పనిచేయకపోవడం వలన, కొన్ని ప్రత్యేక రకాల సూక్ష్మజీవులు సోకడం వలన ఓజీనా వస్తుందని నమ్ముతారు. సిఫిలిస్, కుష్టు వలన కూడా ఇది వస్తుంది.

ముక్కులో నుండి చీమిడి నుండి దుర్గంధం వస్తుంది. అది పక్క వారికే గాని, ఆ వ్యక్తికి మాత్రం తెలియదు. వారికి వాసనలు తెలియవు. ముక్కులో పొక్కులు కట్టి, వాటిని తొలగించే ప్రయత్నం చేసినపుడు రక్తం కారుతుంది.

ముక్కులో ఇతర వస్తువులు : చిన్న పిల్లలు తాము ఆడుకుంటున్న లేదా చేతికందిన వస్తువులను ముక్కులో పెట్టుకొనడం తరచుగా జరిగేదే! ఈ విషయాన్ని తల్లిదండ్రులు వెంటనే గమనించని సందర్భాలలో పిల్లల ముక్కులో నుండి రక్తం, దుర్వాసన వస్తాయి. ముక్కులో పెట్టుకున్న వస్తువును వైద్యులు అవసరమైతే మత్తుమందు కూడా ఇచ్చి తీసేస్తారు. ఇలా తీసేటప్పుడు వస్తువును మరింత లోనికి నెట్టకుండా జాగ్రత్తపడడం చాలా అవసరం. ఇందుకోసం వాడిగా ఉండే పరికరాలు వాడకూడదు.

గమనిక : ముక్కు దిబ్బడను వదిలించే మందు చుక్కలను అదే పనిగా వాడకూడదు. వాటిని ఎక్కువగా వాడితే లాభం కన్నా నష్టమే ఎక్కువ. ముక్కును అనవసరంగా గట్టిగా చీదకూడదు. దీనివలన ముక్కులో నుండే సూక్ష్మజీవులు సులభంగా లోపలి భాగాలకు సోకే అవకాశం ఉంటుంది. అవి చెవులలోకి కూడా సోకగలుగుతాయి. ★

రెడ్డి రాజ్యాల చరిత్ర

రెడ్డి రాజ్యాల చరిత్ర
రచన : మల్లంపల్లి సోమశేఖర శర్మ,
అనువాదం : ఆర్వీయార్-అఖిల భారత రెడ్ల సంక్షేమ సమాఖ్య, శ్రీశైలం పేజీలు : 523
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

రెడ్డి రాజుల కళాసాహిత్య పోషణ - వారి కాలం నాటి సామాజిక, ఆర్థిక సాంస్కృతిక స్థితిగతులు, వివిధ రాజుల వ్యక్తిత్వ విశేషాలు మొదలైన వాటి గురించి చర్చించిన అపూర్వ పరిశోధక గ్రంథం మల్లంపల్లి సోమశేఖర శర్మ ఇంగ్లీషులో రచించిన 'హిస్టరీ ఆఫ్ ది రెడ్డి కింగ్‌డమ్స్'. 1948లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ గ్రంథాన్ని ప్రచురించగా, అఖిల భారత రెడ్డి సంక్షేమ సమాఖ్య 1993లో పునర్ముద్రించడంతో పాటు, ఆర్వీయార్‌తో చేయించిన తెలుగు అనువాదాన్ని ఇప్పుడు వెలువరించారు.

తెలుగుదేశ చరిత్రకు సంబంధించి ప్రామాణిక గ్రంథంగా రూపొందిన ఈ పుస్తకం తర్వాత కాలంలో పరిశోధకులకు, చరిత్రకారులకు, రచయితలకు రిఫరెన్స్ పుస్తకంగా మిగిలిపోయింది. ఈ పుస్తకం తెలుగు అనువాదం లేకపోవడం వలన కొంతమంది రచయితలు, పరిశోధకులు ఈ సమాచారాన్ని యథాతథంగా స్వంతం చేసుకున్నారు. ఇటీవలే ఈ పుస్తకం తాలూకు మొదటి భాగం తెలుగు విశ్వవిద్యాలయం వారి 'వంద ప్రచురణల స్కీం'లో వెలువడింది. కాని పూర్తి భాగం తెలుగు అనువాదం ఇప్పుడే ఇలా అందుబాటులోకి వచ్చింది.

క్రీ.శ. 14, 15 శతాబ్దాల్లో తెలుగునాడును పరిపాలించిన రెడ్ల చరిత్ర ఇది. కొండవీడు, రాజమహేంద్రవరం, కందుకూరు అనే మూడు రెడ్డి రాజ్యాల చరిత్ర ఇది. విశాఖ జిల్లా సింహాచలం నుంచి నెల్లూరు (ప్రస్తుతం ప్రకాశం జిల్లా) జిల్లా కందుకూరు వరకు వ్యాపించిన ఈ రాజ్యాలలో మొదటిదీ, ముఖ్యమైనది కొండవీడు. మిగిలిన రెండూ వారి శాఖలు. రేకపల్లి, వరంగల్ ఏలికలైన మసునూరి ప్రభువుల సామంతులుగా వున్న రెడ్డి రాజులు త్వరలోనే స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. కాకతీయానంతర కాలంలో హిందూ పునరుద్ధరణ సమయంలో కీలకమైన పాత్రను పోషించారు. కొండవీడు రాజ్యస్థాపకుడైన ప్రోలయవేముని స్వతంత్ర పాలనాధికార ఆరంభ దినాలుగానీ, కడపటి పాలకుడైన రాచవేముని కాలం గాని ఇతమిత్థంగా తేల్చి చెప్పడం కష్టమే అయినా కొండవీటి రెడ్డి రాజుల చరిత్రను దొరికినంత వరకు వివరంగా వెలికి తీశారు.

రాజమహేంద్రవరం కేంద్రంగా వున్న రెడ్డి రాజులు తమ రాజ్యాన్ని ఒరిస్సాలో కటక్, పూరీల వరకు విస్తరింప చేశారు. గజపతులు-విజయనగర రాజుల మధ్య జరిగిన పోరాటాల మధ్య చిక్కుకొని రెడ్డి రాజ్యం క్రమంగా క్షీణించిపోయింది. గజపతుల ఆక్రమణతో రాజమహేంద్రవరం తన ఉనికిని కోల్పోవడంతో రెడ్డిరాజ్యం తుడిచిపెట్టుకుపోయింది. 13వ శతాబ్దం చివరి వరకు బలోపేతంగా వున్న కందుకూరు రెడ్డిరాజులు విజయనగర రాజుల దండయాత్రతో సామంతులుగా మారకతప్పలేదు. రెడ్డి రాజుల కాలంలోని పాలనా విధానాన్ని, ప్రభుత్వ శాఖలు - విధులను, న్యాయ వ్యవస్థను, సైన్య నిర్వహణా పద్ధతుల గురించి మొదటి భాగం తెలియచేస్తుంది.

రెండవ భాగం రెడ్డి రాజుల కాలం నాటి ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలను వివరంగా తెలియచేస్తుంది. ఆనాటి సామాజిక రీతులు, వారి మత విధానాలు, సాంఘిక ఆచారాలు, కర్మకాండలు - పండుగలు, వినోదాలు- వేషధారణ రీతులు, వ్యవసాయం - వ్యాపారం, క్రీడలు - లలిత కళలు ఇలా ఒక్కొక్క అంశాన్ని కూలంకషంగా శోధించి వెలికి తెచ్చారు. చివరగా అప్పటి రాజుల కళాపోషణ గురించి తెలియజేస్తూ ఆ కాలంలో వెల్లివిరిసిన సాహిత్యాల్ని - సాహిత్యకారుల గురించి తెలియజేశారు.

తెలుగుదేశ చరిత్రకు సంబంధించి పురావస్తు ఆధారాల కంటే వాఙ్మయాధారాలే ఎక్కువ ప్రయోజనకరంగా వున్నాయి. వీటిని దేశీయ, విదేశీయాలుగా విభజించవచ్చు. దేశీయ సాహిత్యంలో వినాశ చరిత్రలు, సాధారణ సాహితీ రచనలు, కైఫియత్తులు లేక దండకవితలు అని వ్యవహరించబడే కార్యనిర్వాహక రికార్డులు వున్నాయి. ఆనాటి కాలంలో పర్యటించిన విదేశీ యాత్రికుల, చరిత్రకారుల గ్రంథాలను, డైరీలను విదేశీ రచనలుగా చెప్పుకోవచ్చు. మల్లంపల్లి సోమశేఖర శర్మగారు కేవలం ఈ వాఙ్మయాధారాలకే పరిమితం కాకుండా, అప్పటి వరకు బయటపడిన శిలాశాసనాలతో పోల్చి చూసి నిజాలను ధృవీకరించుకోవడానికి ప్రయత్నించారు. రెడ్డి రాజుల కాలానికి సంబంధించిన పురావస్తు ఆధారాలు చాలా తక్కువగా లభించినా ఉన్న వాటినే చరిత్ర నిర్మాణానికి ఉపయోగించుకున్న విధానాలే ఈ పుస్తకానికి ఎనలేని ప్రామాణికతను తెచ్చి పెట్టాయి.

- కె.పి.అశోక్ కుమార్

స్వీకారం

గౌరువాస్తు
రచన, సంకలనం : ఎస్సెస్ తేజ
వెల : 100/-; ప్రతులకు : ప్రజాహిత పబ్లిషర్స్, 1-1-/181/1, గోల్కొండ క్రాస్ రోడ్స్, హైదరాబాద్



గ్రంథాలూ - గ్రంథకర్తలూ
సేకరణ : కె.యస్.ఆర్.వి.వి.ప్రసాద్,
వెల : 8/-; ప్రతులకు : కె.ఎస్.ఎస్.వి.ఎస్.ఆర్. సోమనాథ్, హెచ్.నెం. 4-23, చెక్‌పోస్ట్ దగ్గర, నల్లజెర్ల, వెస్ట్‌గోదావరి జిల్లా



తారణ
సంపాదకత్వం : డా.టి.శ్రీరంగస్వామి
వెల : 40/-; ప్రతులకు : శ్రీలేఖ సాహితి (సాహిత్య సాంస్కృతిక సంస్థ) ఇ.నెం.5-11-481, విద్యారణ్యపురి, వరంగల్; విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్



400 ఏళ్ళ నాటి నగరం

రాష్ట్ర రాజధానిగా ఉన్న హైటెక్ సిటీ హైదరాబాద్‌కు నాలుగు వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ నగరంలో ఉన్నన్ని పర్యాటక కేంద్రాలు రాష్ట్రంలో మరెక్కడా లేవంటే అతిశయోక్తి కాదు. గోల్కొండ కోట, చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, నెహ్రూ జంతు ప్రదర్శనశాల, గండిపేట చెరువు, దుర్గం చెరువు, అసెంబ్లీ భవనాలు, పబ్లిక్‌గార్డెన్స్, హుస్సేన్‌సాగర్ దాని చుట్టూ గల అందమైన సౌధాలు, శిల్పారామం, హైటెక్‌సిటీ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. పైగా ఎన్నో ఉత్సవాలను సాంస్కృతిక సంపదగా గుర్తించి ప్రభుత్వం వాటి రక్షణకు చర్యలు తీసుకుంటోంది.

శేషు

హైదరాబాద్ నగరం ఎప్పుడు పుట్టిందో చార్మినార్ అప్పుడే నిర్మాణమైంది. ప్రస్తుతం చార్మినార్ అనే అద్భుత కట్టడం ఉన్న ప్రదేశాన్ని పాతనగరం అని పిలుస్తున్నారు. ఒకప్పుడు అదే ప్రధాన కూడలి. నాలుగు రోడ్ల కూడలిలో నాలుగు స్తంభాలతో ఠీవీగా నిలబడి ఉన్న చార్మినార్ ఎత్తు 180 అడుగులు. దాదాపు 18 సంవత్సరాల పాటు చార్మినార్ ఎక్కి నగరాన్ని వీక్షించే అవకాశాన్ని నిషేధించిన ప్రభుత్వం రెండేళ్ళ క్రితమే సందర్శకులను పైకి ఎక్కడానికి అనుమతిస్తోంది. నగర చరిత్రలో భాగమైన చార్మినార్ సందర్శించడం హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్కరికి సంతోషాన్ని కలిగిస్తుంది.

గోల్కొండ కోట

గోల్కొండ కోట చరిత్ర ప్రసిద్ధి చెందింది. కుతుబ్‌షాహి వంశ స్థాపకుడైన సుల్తాన్ కులీ హత్యానంతరం రాజరికపు ఎత్తులు, జిత్తులతో చివరకు ఈ కోట 1687లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు వశమైంది. కోటలో పలు నిర్మాణాలు శిథిలమవుతున్నా అనేక కట్టడాలు చెక్కు చెదరకుండా ఉండి అలనాటి నవాబుల దర్పానికి, వారి నిర్మాణ కౌశలానికి దర్పణాలుగా ఉన్నాయి. కోటలో కొండపై భాగానికి కూడా మంచినీటి సరఫరా, డ్రయినేజీ సౌకర్యం ఏర్పాటు



ఇప్పటికీ ఆశ్చర్యం గొలుపుతాయి. గొల్కొండ నవాబుల చరిత్రను కోటలో దృశ్య-శ్రవణ పద్ధతి ద్వారా సందర్శకులకు తెలియచేస్తారు.

మక్కా మసీదు

చార్మినార్‌కు సమీపంలోనే గల మక్కా మసీదుకు కూడా ఎంతో చరిత్ర ఉంది. హైదరాబాద్ నగర నిర్మాతే దీని నిర్మాణాన్ని ప్రారంభించినా మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాలనలో ఆయన ప్రత్యక్ష పర్యవేక్షణలోనే ఇది పూర్తయింది. మక్కా మసీదు ప్రధాన ద్వారానికి ఉపయోగించిన ఇటుకలు మక్కా నుండి తేవడంతో ఆ పేరు వచ్చింది. సువిశాల ప్రాంగణంలో గల ఈ మసీదులో ఒకేసారి పదివేల మంది ప్రార్థన చేసుకోవడానికి వీలవుతుంది.



కుతుబ్‌షాహీ సమాధులు

గోల్కొండ నవాబుల వంశం మొత్తం ఒకే స్థలంలో అద్భుతమైన సమాధుల నడుమ విశ్రాంతి తీసుకుంటోంది. బహుశా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక రాజ వంశంలోని అందరూ ఒకేచోట ఖననం కావడం అరుదైన విషయం. గోల్కొండకు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న ఈ సమాధులు పర్షియన్, పఠాన్, హిందూ శిల్ప కళా రీతులతో నిర్మాణమయ్యాయి. ఈ సమాధులు కూడా పర్యాటకులను ఎంతగానో అలరిస్తాయి.

సాలార్‌జంగ్ మ్యూజియం

ఒకే ఒక వ్యక్తి సేకరించిన అపురూప కళాఖండాలతో ఏర్పాటు చేసిన మ్యూజియం బహుశా ప్రపంచంలో ఇది ఒక్కటే అని అంటారు. హైదరాబాద్ నిజాంకు వారసత్వ ప్రధానిగా మూడవ సాలార్‌జంగ్ అబ్దుల్ ఖాసిం యూసఫ్ అలీఖాన్ తన 24వ ఏటనే బాధ్యతలు స్వీకరించాడు. తరచుగా విదేశాలకు వెళ్ళే సాలార్‌జంగ్ అక్కడ కనిపించిన అపురూప వస్తువులను కొనుగోలు చేసి తెచ్చేవాడు. అదేవిధంగా పేరుపొందిన మ్యూజియంలను కూడా సందర్శించేవాడు. తాను సేకరించిన వస్తువులు, కళాఖండాలతో మ్యూజియం ఏర్పాటు చేయాలని భావించేవాడు. దానికనుగుణంగానే సాలార్‌జంగ్ మ్యూజియం ఏర్పాటయింది. ఈ మ్యూజియంలో ప్రదర్శించే అద్భుత పెయింటింగులు, శిల్పాలు, ఆభరణాలు, వివిధ రకాల వస్తువులు చూడటానికి ఒక రోజు సరిపోదు. (మిగిలిన ప్రదేశాల గురించి వచ్చే వారం) ★

ఆరోగ్యకర సాహిత్యం అందించే ఆరోగ్యం

ఆయన వృత్తి రీత్యా ప్రతినిత్యం లక్షలాది ప్రజలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సత్సంబంధాలు కలిగిన బాధ్యతాయుతమైన అధికారి. ప్రవృత్తిరీత్యా ప్రజల్ని చైతన్యవంతం చేసే రచనలతో పాటు, నటుడిగా, కళాకారుడిగా తాను ధరించే పాత్రలకు న్యాయం చేకూర్చగలిగిన కళాజీవి ఆయన. ఆయన పేరు సుద్దపల్లి ఆరోగ్యం. తన పేరులోనే 'ఆరోగ్యాన్ని' చేర్చుకున్న ఆయన ప్రజలకి ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని అందించటమే తన లక్ష్యం అంటారు. అటువంటి ఆరోగ్యం గురించి, వృత్తిరీత్యా, ప్రవృత్తిరీత్యా ప్రజల కోసమే పాటుపడే ఆయన ఉన్నతాశయాల గురించి ఈ వారం కళాసాహితిలో తెలుసుకుందాం.



చలపాక ప్రకాష్

తెనాలి పట్టణ సమీపంలోని సుద్దపల్లి గ్రామంలో 1945లో జన్మించిన ఆరోగ్యం, కళాశాల స్థాయి నుండే సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సమాజంలోని అసమానతలు, దురాచారాలపై సమరం సాగిస్తూ జాతీయ భావాలను పెంపొందించే రచనలు చేసి పలు సందర్భాలలో రాష్ట్ర స్థాయిలో బహుమతులు గెలుచుకున్నారు. తనతల్లి, అన్నగార్లు గాయకులు కావడం, చేత చిన్న వయస్సులోనే ఆరోగ్యానికి గానం వంటబట్టింది. తాను చదివింది కొలకలూరులో అయినప్పటికీ సీనియర్ అధికారి దయాచారి తన క్లాస్‌మేట్ కావడం పలువురి మిత్రుల ప్రోత్సాహంతో స్కూల్ స్థాయిలోనే నాటకాలు, ఏకపాత్రాభినయాలు ప్రదర్శించి పలువురి ప్రశంసలు పొందారు ఆరోగ్యం. గాయకుడిగా పాటలు పాడటమే కాకుండా వందలకు పైగా పాటలకు తానే స్వంతంగా బాణీ కట్టి సంగీత ప్రియుల మన్ననలూ పొందారు ఆరోగ్యం. 'కరుణాంజలి' అనే తొలి క్యాసెట్ వెలువరించడంతో పాటు తానే రచన, స్వరకల్పన, గానం సమకూర్చుకున్నారు. 'కవితాంజలి' తొలి కవితా, పాటల సంపుటి వెలువరించి తోటి రచయితల అభినందనలు అందుకున్న ఆయనకు యతిప్రాసలతో రాయడమంటే ఎంతో ఇష్టమని చెప్పారు. జాతీయ సమైక్యతపై ఆయన రచించిన గేయం దూరదర్శన్‌కు ఎంపికైన సందర్భంగా ఉత్తమ గేయ రచయితగా అప్పటి విజయభాస్కరరెడ్డి ప్రభుత్వంలోని మంత్రి రోశయ్య చేతుల మీదుగా బహుమతి అందుకోవటం జీవితంలో మరపురాని జ్ఞాపకం అంటారు.

ఇక నటుడిగా సెక్రటేరియట్‌లోని కళాకారుల బృందంలో ఒకరుగా వుండి రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆయన ప్రదర్శించిన కొవ్వొత్తి ఏకాంకికకు రవీంద్ర భారతిలో అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్న ప్రథమ బహుమతిని నెల్లూరులో ఆర్డీఓగా పని చేసిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చేతుల మీదుగా అందుకున్న తెలుగు సేవా పత్రంను జీవితంలో మధురమైన మైలురాళ్ళుగా భావిస్తారు ఆరోగ్యం. సాంస్కృతిక బృందంతో అల్లూరి సీతారామరాజుపై రూపొందిన ప్రదర్శనను గుంటూరు, నెల్లూరు, రాజమండ్రి, కావలి తదితర ప్రాంతాలలో ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు. ఆయన ప్రదర్శించిన బెస్ట్ అవార్డ్ సెక్రటేరియన్‌గా స్థానం సంపాదించుకోగా, ఇంకా వంశవృక్షం, నిరుద్యోగం, చేదునిజాలు, ఎప్పుడొచ్చిందీ స్వాతంత్ర్యం తదితర ఎన్నో నాటకాలు ప్రేక్షకుల హృదయాలలో స్థానాన్ని పొందాయి. సాంఘిక దురాచారం, వరకట్న నిషేధంపై పలు ప్రసంగాలు చేశారు. సుద్దపల్లి పేరుతో ఆయన రాసిన 15 గేయాలు దూరదర్శన్‌లో ప్రసారానికి నోచుకోగా, సాంఘిక దురాచారాల నిర్మూలనపై నిర్వహించిన పలు చర్చా గోష్టుల్లో పాల్గొని రేడియో శ్రోతలలో ఆలోచనలు రేకెత్తించే ప్రసంగాలు చేశారు ఆరోగ్యం. 'జననీ ఓ తెలుగుతల్లీ.." అనే దేశభక్తి భావాలతో కూడిన గేయం ప్రసిద్ధమైనదిగా రాష్ట్రస్థాయిలోనే ప్రథమ బహుమతిని సాధించిపెట్టింది ఆరోగ్యానికి. 1978లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా సెక్రటేరియట్‌లో చేరిన వీరు కృష్ణాజిల్లా డిఆర్‌ఓగా ఇటీవల పదవీ విరమణ చేశారు. అత్యంత బాధ్యతాయుతమైన పదవులలో అధికారిగా వుంటూనే ఈ రచనా, కళా వ్యాసంగాల్ని ఎలా నిర్వర్తించగలిగారని ప్రశ్నించినపుడు రాత్రిళ్ళు మాత్రం ఎంతో సమయాన్ని తన కళాతృష్ణక వెచ్చించేవాడినని చెప్పారు. ఈ విధంగా వృత్తిరీత్యా ప్రభుత్వాధికారిగా ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, తన ప్రవృత్తి రీత్యా కూడా ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే కళారూపాలతో ముందుకు సాగిన 'ఆరోగ్యం', తన రిటైర్‌మెంట్ జీవితంలోనూ మరింత ఆరోగ్యంతో ముందుకు సాగుతూ ప్రజాకళాకారుడిగా నిలిచిపోవాలని కోరుకుందాం. ★

కనువిప్పు

రేకులు విప్పిన విరి
అవుతుంది సౌరభాల ఝరి
మనసు విచ్చుకుంటేనే
మధుమాసమవుతుంది మనుగడ
ఆలోచనలకు ఆశయాల మెరుపులద్ది
అంతరంగాన్ని ఆవిష్కరించుకున్నప్పుడు
దృశ్యమాన జగత్తు రూపాభరణమవుతుంది
కన్నీటినీ పన్నీటినీ
నేత్రద్వయం సమాదరించినపుడు
నీడలా వెంటాడుతున్న అహంకారం
పగిలిపోయిన గోడలా కూలుతుంది
సంస్కారం సర్వాంగసుందరమైనపుడు
పరిష్కారం తేనెవాకవుతుంది.
అగాధ జలనిధిలోకి
అంతర్వీక్షణ కిరణాలను ప్రసరిస్తే
మనసు తలపుల అరలలో
మంచి గంధం మాట్లాడుతుంది
జిజ్ఞాస సూక్ష్మదర్శనమైనపుడు
వేయి నాల్కలు చాచే అజ్ఞానం
చీకటి కలుగులోకి జారుకుంటుంది.
విశ్వాసం, వివేచన, విజ్ఞత
హృదయ నేత్రాలను స్పర్శించినపుడు
మనిషి మహోన్నతుడవుతాడు
పతన పతంగాన్ని రెక్కలుగా దాల్చి
కూర్చున్న కొమ్మను కూల్చుకుంటే
చేరవలసిన శిఖరాగ్రపీఠం
శిధిల శిల్పమవుతుంది.

- సి.కామేశ్వరరావు

ఉదయించు ఉద్యమమై!

వర్షాభావపు కరువు కాటకాల
వలస పక్షులై సన్నకారు రైతులు
కూలిపని కొరతకు తిండికి వాచి
ఎండిన డొక్కల శ్రమజీవులు
చదువులు కొని నడిరోడ్డున
పడి దారుల్లేని నిరుద్యోగులు
శ్రమదోపిడి చేయువివిధ
విధానాల సెగల పడిన కార్మికులు
దేశం మొత్తం నిరాశాజనకం
చిత్రవిచిత్రంగా కుటుంబాలెన్నో
చీలికలై పేలికలై కకావికలై
అస్సురుస్సురని ఆవురావురని
బావురుమంటూ రోదిస్తుంటే
నెత్తుటి ధారల తడిసినా
ఉద్యమమింకా కదం తొక్కదా?
కన్నీటి సరోవరాల్లో మునిగి
కటిక చీకట్లు కరిగిపోవా?
ముచ్చెమటల తడిన పడినా
చింతనిప్పులు చల్లబడవా?
పెనుగాలికి ఎగిరే ఎండుటాకులై
సగటు మనుషులు నిస్తేజమైతే
ప్రస్తుత నిద్రాణ విధానాలకిక
వేటు తప్పదు! కాటు తప్పదు!
జనజీవన చైతన్యం తక్షణమే
ఉద్యమమై ఉదయించక తప్పదు!!

- పోలాకి హేమా నారాయణ్

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

ఇచ్చిన అప్పు రాబట్టుకోవాలంటే?

కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా మండలం పోరుమంచాల గ్రామంలో నివసించే అదే గ్రామంలోని ఒకే వ్యక్తికి నేను మాకు ఉన్న మూడెకరాల పొలాన్ని సాగు చేయుటకు ఎప్పటి సేద్యం కిరాయి అప్పుడే ఇచ్చునట్లు ఖరారు చేసుకొని, ఎప్పటి కిరాయి అప్పుడే చెల్లిస్తూ మా పొలం సాగు చేయించుకొనే వాడిని.

అతని బిల్లులు మంజూరు కానందున, నన్ను రు.5,000లను నెలకు నూటికి రు.2 వడ్డీ ప్రకారంగా అప్పుగా ఇవ్వమని ప్రాధేయపడ్డాడు. అతను మా పొలం బాడుగ సేద్యం చేస్తున్నందున ఆ అభిమానంతో 8-4-1991వ తేదీన రు.5,000 అప్పుగా ఇచ్చాను. నాకు అదే రోజున ప్రామిసరీ నోటు రాయించి ఇచ్చాడు. 1991-1992 మధ్య కాలం పంట వచ్చినప్పుడు బాకీ చెల్లించమన్నాను. పండిన పంటను వేరే అప్పుల వాళ్ళు అప్పులోకి తీసుకెళ్ళినారు. నాకు వచ్చే సంవత్సరం బాకీ మొత్తం చెల్లిస్తానన్నాడు.

నాకు 20-6-1992వ తేదీన ప్రభుత్వ ఉద్యోగం (వాచ్‌మెన్) వచ్చిన కారణంగా నేను మా గ్రామం వదిలి కర్నూలు జిల్లా ఆలూరు చేరుకున్నాను. నేను ఊరువదిలే ముందు ఒకసారి హెచ్చరించగా పంట వచ్చిన తరువాత చెల్లిస్తానన్నాడు.

నేను 1992-1993 మధ్య కాలంలో వచ్చు పంట నూర్పిళ్ళవ్వగానే మా గ్రామం పోయినాను. అప్పు గురించి అడగగా నాకు పంట సరిగా పండలేదు. ఇంకొక్క వెయ్యి రూపాయలు సహాయం చేస్తే ఇంతకు ముందు ఇచ్చిన రు.5,000/- దానికి అయిన వడ్డీ, ఇప్పుడిచ్చే రు.1,000/- కలిపి వచ్చే సంవత్సరం మొత్తం చెల్లిస్తాను. నా పిల్లల మీద ప్రమాణం చేసి చెబుతున్నా అన్నాడు. నాకు జాలి వేసి మరలా రు.1,000/- ఇచ్చాను.

నేను 1995 సంవత్సరం పంట రాగానే పోయి అడగగా వేరే అప్పుల వాళ్ళు నూటికి రు.5/- వడ్డీ ప్రకారం అతని బాకీ ఇచ్చిన వాళ్ళు పంటను లాక్కున్నారు. వాళ్ళు ఊర్లో కాచుకొని వుండేవాళ్ళు. నేను వేరే ఊరి నుండి పోయి అప్పు అడిగే వాణ్ణి కావున నాకు ప్రామిసరీ నోటు మూడు సంవత్సరాల కొకమారు తిరిగి రాయిస్తున్నాడే గాని అప్పు తీర్చడం లేదు.

26-5-2002 తేదీ నాటికి అసలు + వడ్డీ కలిపి 29,400లకు ప్రామిసరీ నోటు రాయించి ఇచ్చి, 2004 సంవత్సరం నుండి 3 సంవత్సరాల పాటు నా పొలం బాకీలోకి కౌలుకు ఇస్తాను. నీవు వేరే వాళ్ళకు కౌలుకు ఇచ్చుకొని పొమ్మన్నాడు. దానికి నేను సరేనని ఒప్పుకొన్నాను. 12-3-2004వ తేదీన మా గ్రామం పోయి పొలం కౌలుకు రాసివ్వమన్నాను. నేను రాసివ్వను అని మొండికేసి నీ ఇష్టమొచ్చినది చేసుకో అని అన్నాడు.

నేను అతనికి ఇచ్చిన రు.6,000/-లను అప్పట్లో బ్యాంకులో వేసుకొన్నా ఇప్పటికి దాదాపుగా రు.28,000/- అయ్యేవి. నేను దయ తలచి బాగుపడాలని అతనికి సాయం చేసిన నాకే ద్రోహం చేస్తున్నాడు.

26-5-2002 తేదీ నాటికి రు.29,400/-లకు ప్రామిసరీ నోటు ఉన్నది. ఈ బాండును డిక్రీ చేయాలంటే బాండు పుట్టిన జ్యూరిస్ డిక్షన్‌నందే డిక్రీ చేయాలా? నేను ఉద్యోగం చేస్తున్న స్థలానికి దగ్గర్లోని కోర్టు నుండైనా డిక్రీ చేయవచ్చా? ఈ బాండును డిక్రీ చేయాలంటే ఎంత ఖర్చవుతుంది. నేను ఇంతవరకు కోర్టు మెట్లు ఎక్కినవాడిని కాదు. కావున ఈ సమస్యకు న్యాయసలహా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

- పి. ఫక్రుద్దీన్, తుగ్గలి, కర్నూలు జిల్లా

మీరు గతంలో అతనికి అప్పు ఇచ్చినా అసలు + వడ్డీ కలిపి ఎప్పటికప్పుడు ప్రామిసరీ నోటు రాయించారు. కావున మీరు అతని నుండి డబ్బు చట్ట ప్రకారం రాబట్టుకోవచ్చు. మీరు ప్రస్తుతం వేరే నివాసంలో ఉంటున్నారు కావున మీరు ఉంటున్న ప్రదేశంలో గాని, లేదా మీ సొంత గ్రామంలోని కోర్టులో గాని మనీ రికవరీ దావా వేయవచ్చు. మీరు ఉంటున్న ప్రాంతం కోర్టు పరిధిలోకన్నా మీ సొంత ఊరు పరిధిలో ఉండే కోర్టులో దావా వేస్తేనే మీకు మంచిది. ఎందుకనగా డిక్రీ అయ్యాక ఇక్కడే అతని భూమిని మీరు అటాచ్‌మెంట్ అడగవచ్చు. అది ఈ కోర్టు పరిధిలోనే ఉంటుంది. మీరు ఉంటున్న కోర్టు పరిధిలో వేస్తే మీరూ అది డిక్రీ అయ్యాక ఎక్స్‌క్యూషన్ పిటిషన్ వేస్తే ఈ కోర్టుకే ట్రాన్స్‌ఫర్ కావలసి ఉంటుంది. కావున మీకే ఎక్కువ సమయం పడుతుంది. మీరు ఒకటికి రెండుసార్లు వచ్చిపోయినా మీ కేసు ఇప్పుడు త్వరగా తీర్పుకావించబడుతుంది. అవసరమైతే ఆలస్యం ఉండకూడదనుకుంటే మీ సొంత ఊరు అనగా ప్రతివాది ఆస్తి వున్న పరిధి కోర్టులోనే వేస్తే మంచిది.

నాకు ఉద్యోగం వస్తుందా?

నేను 1983 నవంబర్ 3న తపాలా శాఖలో ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంట్ డెలివరి ఏజెంట్‌గా చేరాను. చాలా కాలం తరువాత మాకు 29.07.201న ప్రమోషన్ టెస్ట్ నిర్వహించారు. 4.07.2002న ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం నుండి రిజిస్టర్డు పోస్టు ద్వారా ఒక లేఖ వచ్చింది. దానికి అనుగుణంగా ఖమ్మం, గుడివాడ, ఏలూరు, నల్గొండ డివిజన్లలో ఎక్కడైననూ లేదా ఎ.పి. సర్కిల్‌లో ఎక్కడైననూ పని చేయుటకు సిద్ధమేనని తెలియచేశాను. నా నుండి విల్లింగ్ లెటర్ వెళ్ళి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా, సూపరింటెండెంట్ కార్యాలయం నుండి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారమూ తెలియలేదు. నాకు ఉద్యోగం వచ్చే అవకాశం వున్నదా? లేదా? నా సమస్యకు తగిన పరిష్కారాన్ని సూచించగలరు.

- నీలం రవి, వేసూరు, ఖమ్మం జిల్లా.

మీ అధికారులు పంపించిన ప్రొసీడింగ్స్‌ను బట్టి మీరు ప్రమోషన్‌కు అర్హత పొంది సెలక్టయితే మీరు ఏ డివిజన్‌లోనైనా పని చేయడానికి సిద్ధమేనా అని అడిగారు. కాని మిమ్మల్ని సెలక్ట్ చేసినట్లు చెప్పలేదు కదా. మీరు ఫలితాల కోసం మీ సూపరింటెండెంట్‌ని సంప్రదించినట్లయితే వాటి ఫలితాలు తెలుసుకోవచ్చు. వారు మీకు ఫలితాలు ఏ కారణంతోనైనా చెప్పకపోయినట్లయితే, మీరు తప్పక ఫలితాల్లో సఫలీకృతులవుతామన్న నమ్మకం మీకుంటే మీరు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో ఆ సంబంధిత పరీక్షా ఫలితాల కాగితాలు తెప్పించమని అప్లికేషన్ వేయండి. మీకు సమాధానం చెప్పకున్నా ట్రిబ్యునల్‌లో వాళ్ళు తప్పక తెలియజేస్తారు. ఆ ఫలితాలను బట్టి ప్రమోషన్ ఆధారపడి ఉంటుంది.



రుచి

మైసూర్ బజ్జీలు

కావలసిన వస్తువులు:

మైదా	:	పావు కిలో
పెరుగు	:	రెండు కప్పులు
ఉప్పు	:	సరిపడినంత
పచ్చిమిర్చి	:	6
పెద్ద ఉల్లిపాయలు	:	2
జీలకర్ర	:	1 స్పూను
అల్లం	:	చిన్న ముక్క
కరివేపాకు	:	రెండు రెబ్బలు
నూనె	:	పావు కిలో

తయారుచేయు విధానం:

మైదాపిండిని శుభ్రంగా జల్లించుకోవాలి. ఉల్లిపాయలు, కరివేపాకు, పచ్చిమిర్చి, అల్లం చిన్న ముక్కలుగా కట్ చేయాలి. మైదాపిండితో ఈ ముక్కలు, పెరుగు, ఉప్పు, జీలకర్ర వేసి బజ్జీల పిండిలాగ కలపాలి. ఈ పిండిని నాలుగ్గంటలు నానబెట్టాలి. పొయ్యిమీద బాండీలో నూనెపోసి కాగనివ్వాలి. ఇవి పునుగులులాగా వేయాలి. ఇవి పొంగి మెత్తగా బాగుంటాయి. వీటికి అల్లంచట్నీ బాగుంటుంది. చట్నీ లేకున్నా బాగుంటుంది. ఇవి వేడిగా తినాలి.

ఆలూతో చక్రాలు

తయారుచేసే విధానం:

బంగాళా దుంపలు మెత్తగా ఉడికించుకోవాలి. తొక్కలు తీసివేసి మెత్తగా చేయాలి. నువ్వులు, వాము రాళ్ళు లేకుండా శుభ్రం చేసుకోవాలి. బియ్యం పిండిలో మెత్తగా చేసిన బంగాళా దుంపలు, నువ్వులు, వాము, ఉప్పు, కారం, నెయ్యి లేక డాల్డా వేసి కలుపుకోవాలి. స్టౌమీద బాండీ పెట్టి నూనెపోసి కాగనివ్వాలి. నూనె కాగిన తర్వాత చక్రాల గిద్దలలో పిండిపెట్టి చక్రాలు వత్తుకోవాలి. వేగిన తర్వాత తీసి వేయాలి. ఇవి పదిరోజులు నిల్వ ఉంటాయి. ఇవి కరకరలాడుతూ చాలా రుచిగా ఉంటాయి.

కావలసిన వస్తువులు:

బియ్యం పిండి	:	ఒక కిలో
బంగాళాదుంపలు	:	అర కిలో
వాము	:	50 గ్రాములు
కారం	:	ఒక స్పూను
ఉప్పు	:	తగినంత
డాల్డా లేక నెయ్యి	:	వంద గ్రాములు
నువ్వులు	:	50 గ్రాములు
నూనె	:	ఒక కిలో

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఎంచక్కా ఒక పోస్ట్ కార్డు తీసుకుని మీ ...రు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ...ంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం ...య్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే.

మరి మా అడ్రస్: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు: జె.రాంబాబు
వయసు : 13 సం॥
చదువు : 7వ తరగతి, యు.పి.ఎస్ స్కూల్
హాబీలు : ప్రజాశక్తి చదవడం, క్రికెట్ చూడటం, వార్తలు వినడం, టీవీ చూడటం.
చిరునామా:
జె.రాంబాబు,
సన్నాఫ్ నాగులు, తూటికుంట్ల (పోస్ట్),
బోనకల్ (మం), ఖమ్మం జిల్లా.

పేరు : సి. హెచ్.లత
వయసు : 4 సం॥
చదువు : 1వ తరగతి, లాబ్ స్కూల్, ఓ.యు. క్యాంపస్
హాబీలు : కంప్యూటర్, సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడటం, డ్రాయింగ్, పెయింటింగ్ వేయడం, ఆటలు, పాటలు, వర్డ్ బిల్డింగ్ ఆడటం.
చిరునామా: సి. హెచ్.లత, డాటరాఫ్ రవికుమార్, చిక్కడపల్లి, హైదరాబాద్.

పేరు:జక్కంశెట్టి లోక్ చరణ్
వయసు : 14 సం॥
చదువు :8వ తరగతి
హాబీలు : టీవీ చూడటం, ప్రజాశక్తి అనుబంధంలో బొమ్మలకు రంగులు అద్దడం, చుక్కలు కలపటం, జోక్స్ చదవడం
చిరునామా: జక్కంశెట్టి లోక్ చరణ్,
ఆచంట, ఆచంట మండలం,
పశ్చిమ గోదావరి జిల్లా, పిన్: **534 123.**

పేరు : పన్యారం సురేష్
వయసు : 13 సం॥
చదువు : 9వ తరగతి
హాబీలు : బొమ్మలు వేయడం, పోటీలలో పాల్గొనడం, పుస్తక పఠనం, ప్రజాశక్తిలో చిన్నారి చదవడం.
చిరునామా:
పన్యారం సురేష్, సన్నాఫ్ సాంబశివరావు,
కొజ్జిలిపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా-**521 001.**

పేరు : జె.రాధబాబు
వయసు :12 సం॥
చదువు : 6వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడడం, టీవీ చూడడం, వార్తలు వినడం.
చిరునామా:
జె.రాధబాబు,
సన్నాఫ్ నాగులు, తూటికుంట్ల (పోస్ట్),
బోనకల్ (మం), ఖమ్మం జిల్లా.

పేరు:జి.రాంశ్రీ గౌతమ్
వయసు : 14 సం॥
చదువు :9వ తరగతి, అనూస్ అకాడమీ
హాబీలు : నాణాలు, స్టాంపులు సేకరించడం, డ్రాయింగ్, పెయింటింగ్ వేయడం, ప్రజాశక్తి చదవడం, కవితలు రాయటం.
చిరునామా: జి.రాంశ్రీ గౌతమ్, సన్నాఫ్ జి.బాల రంగయ్య, హెచ్.నం.**42/85**,సాయినగర్‌కాలనీ, వనపర్తి పోస్ట్, మహబూబ్‌నగర్ జిల్లా, పిన్: **509 103.**



పేరు: కె.సుబ్బారావు గౌడ్
వయసు : 17 సం॥
చదువు :10వ తరగతి
హాబీలు : మొక్కలు పెంచడం, పుస్తకాలు చదవడం.
చిరునామా: కె.సుబ్బారావుగౌడ్
సన్నాఫ్ కె.రాములు గౌడ్,
హౌస్ నం.**9-89**,
మాచర్ల, గుంటూరు జిల్లా.